## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:61 | బుధవారం, సెప్టెంబర్ 24, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనుకాడం

## మేడారం గద్దెల కొత్త డిజైన్లు రిలీజ్ చేసిన సీఎం రేవంత్




మేడారం: ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పేజ 2లో ▶

## ఆయుధాలు అప్పగించాలి.. భూపతికి మావోయిస్టు కేంద్ర కమిటీ హెచ్చరిక



సీనియర్ మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్ ఎలియాస్ భూపతిపై మావోయిస్టు కేంద్ర కమిటీ కీలక చర్యలు

2లో

## అట్టహాసంగా జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం..

**రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకుంటున్న నిర్మాత సాహు గారపాటి (భగవంత్ కేసరి)**

దిల్లీ: 71వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం అట్టహాసంగా జరుగుతోంది. విజేతలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. పురస్కారాలతోపాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. 2023కి గానూ కేంద్రం ఉత్తమ చిత్రాలు, నటులు, సాంకేతిక నిపుణులను ఇటీవల ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.



## 'ప్రైవేటు'లో 90 శాతం సిజేరియన్లే.. ఇది సరికాదు: సీఎం చంద్రబాబు

సిజేరియన్ల అధిక సంఖ్య: రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయి. ఈ ధోరణిని ప్రభుత్వం ఆమోదించబోదని సీఎం స్పష్టం చేశారు.

ప్రసవాలపై సలహాలు: ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని సూచించారు.

ప్రసవాల గణాంకాలు: రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతుండగా, వాటిలో 42 శాతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయి.



అమరావతి: రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించబోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పట్నుంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. వైద్యారోగ్యశాఖపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ఈమేరకు మాట్లాడారు.

## కృష్ణా ట్రైబ్యునల్‌లో సమర్థమైన వాదనలు వినిపిస్తాం: ఉత్తమ్

దిల్లీ: కృష్ణా ట్రైబ్యునల్‌లో రాష్ట్రం తరఫున సమర్థమైన వాదనలు వినిపిస్తామని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఇవాళ్టి నుంచి మూడు రోజులపాటు కృష్ణా ట్రైబ్యునల్‌లో వాదనలు కొనసాగనున్నాయి.

పేజి 2లో ▶





## మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

**ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు**

**రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం**

**మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు.

పేజి 2లో ▶

## భాజపాలో చేరిన సినీనటుడు వరుణ్ సందేశ్ తల్లి

2లో

## జీఎస్టీ తగ్గింపు ఫలితాలపై జనం ఆరా.. చాలా చోట్ల కానరాని ధరల బోర్డులు




2లో

## 'గ్రూప్- 1 తీర్పు'పై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలు

తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది.

2లో

## గ్రామ పంచాయతీల వారీగా కులగణన సర్వే వివరాలు వెల్లడించాలి: కవిత



2లో

## రాజకీయ, మీడియా వ్యక్తులపై 3,116 తప్పుడు కేసులు



2019-24 మధ్యకాలంలో అక్రమ కేసులు నమోదు
అమరావతి ఉద్యమకారులు, సాధారణ ప్రజలపై అత్యధిక కేసులు
చట్ట ప్రకారం కేసుల పరిష్కారానికి చర్యలు
సీఎం చంద్రబాబుతో తర్వాతి కార్యాచరణపై చర్చ
సీపీఎస్ రద్దు ఉద్యమకారుల కేసుల్లో 80 శాతం ఎత్తివేత
రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

మిగతాది 2లో

## గిరిజన ప్రాంతాల్లో 90% వైద్యుల పోస్టుల భర్తీ



గిరిజన ప్రాంతాలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
మిగిలిన పోస్టుల భర్తీకి వాక్-ఇన్-ఇంటర్వ్యూలు
మార్చ్యూరిలో పీపీపీ విధానంలో వైద్య కళాశాల
కోస్తాంధ్ర జిల్లాల ఆసుపత్రులపై దృష్టి
స్లైమీ విధానంతో వేలమందికి ప్రాణదానం
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

మిగతాది 2లో

# 'ప్రైవేటు'లో 90 శాతం సిజేరియన్లే..
# ఇది సరికాదు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
"ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఇలాంటివి ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయి" అన్నారు.
"ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కావాలనేది మనందరి ఆకాంక్ష. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారు. 2047 నాటికి చైనా జనాభా వంద కోట్లే ఉంటుంది. అప్పటికి భారత్‌లో 162 కోట్లు అవుతుంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ తగ్గిపోతోంది. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోంది. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారు. మన దేశంలో సగటు జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. ఇమ్యునైజేషన్ 97 శాతం సాధించాం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించాం. త్వరలోనే వంద శాతం సాధిస్తాం. గర్భిణుల్లో అనీమియా 32 శాతంగా ఉంది" అని వివరించారు.

### ప్రజారోగ్యంపైనా రాజకీయాలే!
ప్రజల ఆరోగ్యం విషయంలో కొందరు రాజకీయాలు చేయడంపై మండిపడ్డారు. కొందరు ఏమీ తెలియకుండానే మాట్లాడుతూ రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారన్నారు. "ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ ఉండాలని చెప్పింది నేనే. ప్రస్తుతం రాష్ట్రంలో 38 వైద్య కళాశాలలు ఉన్నాయి. వైకాపా హయాంలో 17 వైద్య కళాశాలలకు రూ.1550 కోట్లు ఇచ్చారు. సాలూరులో ట్రైబల్ వర్సిటీ పూర్తి చేసే బాధ్యతను మేం తీసుకున్నాం. వైకాపా చేసినట్లు మేం కూడా చేస్తే మరో 15 ఏళ్లు పడుతుంది. వైద్య కళాశాలల విషయంలో పీపీపీ విధానంలో ముందుకెళ్తున్నాం. మేంవచ్చాక కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ సీట్లు పెరిగాయి. పీపీపీ అంటే తెలుసుకోవాలి. ఆర్థిక సంస్కరణల్లో భాగం. అనేక రంగాల్లో పీపీపీలు వస్తున్నాయి. సంపద సృష్టి జరిగింది. ఈ విధానం కింద పెట్టుబడిదారులు వస్తున్నారు" అని తెలిపారు.ద

# రాజకీయ, మీడియా వ్యక్తులపై
# 3,116 తప్పుడు కేసులు

మొదటిపేజీ తరువాయి
గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019 నుండి 2024 మధ్యకాలంలో రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై అభిప్రాయాలు వ్యక్తం చేసిన సాధారణ ప్రజలపై మొత్తం 3,116 తప్పుడు కేసులు పెట్టిందని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత శాసన మండలిలో వెల్లడించారు. కొణిదెల నాగబాబు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.
గత ప్రభుత్వ చీకటి జీవోలు తెచ్చే సంస్కృతిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగించదని స్పష్టం చేశారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడితే వందలాది మందిపై కేసులు పెట్టారని, తనపైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడంతో కడప కోర్టుకు హాజరయ్యానని తెలిపారు. అన్ని కేసులను చట్ట ప్రకారం పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యమించిన ఉపాధ్యాయులపై నమోదైన కేసుల్లో 80 శాతం ఎత్తివేశామని, మిగిలిన కేసుల పరిష్కారానికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని ఆమె వెల్లడించారు. కేవలం ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే, సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకే లేదా ఫార్వార్డ్ చేసినందుకే ప్రజలపై కేసులు పెట్టారని మంత్రి విమర్శించారు. ఈ కేసుల్లో కొన్ని విచారణ దశలో ఉండగా, మరికొన్ని ట్రయల్ పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈ వ్యవహారంపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించి, పోలీస్ శాఖ, న్యాయ శాఖలతో సమన్వయమై తదుపరి కార్యాచరణను ప్రకటిస్తారని తెలిపారు.
ఇటీవల ఒక పత్రికలో ఎన్డీయే కూటమి సభ్యుల్లో 94 శాతం మందిపై కేసులున్నాయన్న వార్తలపై స్పందిస్తూ, తమ నాయకులపై రాజకీయ కేసులు మాత్రమే ఉన్నాయని, కోడి కత్తి కేసులు, గొడ్డలి వేటు కేసులు, లేదా తల్లి, చెల్లెలు పేరుతో పెట్టిన పర్సనల్ కేసులు లేవని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. గత ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎత్తిచూపినందుకు మాత్రమే ఈ కేసులు నమోదయ్యాయని ఆమె వివరించారు.

# గిరిజన ప్రాంతాల్లో 90%
# వైద్యుల పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి
గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుల భర్తీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శాసనసభలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి ఈ వివరాలను తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతాల్లోని 153 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (పీహెచ్‌సీ) కలిపి 306 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు మంజూరయ్యాయన్నారు. ఇందులో ఖాళీగా ఉన్న 138 పోస్టులకు గాను, గత 5 నెలల్లో 131 పోస్టులను (90%) భర్తీ చేశామన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 31 పోస్టుల (10%) భర్తీకి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉద్యోగ, స్వచ్ఛంద ఉద్యోగ విరమణల వల్ల ఏర్పడిన వైద్యుల కొరతను అధిగమించడానికి వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని, అలాగే పదోన్నతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజారోగ్యమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.ప్రకాశం జిల్లా మార్కాపురం జిల్లా ఆసుపత్రిని బోధనాసుపత్రిగా మార్చే విషయంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం గందరగోళం సృష్టించడం వల్ల వైద్యులు, మౌలిక సదుపాయాలకు కొరత ఏర్పడిందని మంత్రి ఆరోపించారు. దీని నిర్మాణాలకు రూ.47 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారని తెలిపారు. కూటమి ప్రభుత్వం 625 పడకలతో మార్కాపురం వైద్య కళాశాలను పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో నడపాలని నిర్ణయించిందని ఆయన వెల్లడించారు.ఇన్ సర్వీస్ కోటాలో పీజీ చేసేందుకు వెళ్లిన సుమారు 250 మంది వైద్యులు నవంబర్‌లో తిరిగి వస్తారని, వారిని అవసరమైన ఆసుపత్రుల్లో నియమిస్తామని తెలిపారు. కనిగిరి, కోవూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెంలో ఉన్న ఆసుపత్రుల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. గుండెపోటుతో బాధపడేవారికి ప్రత్యేక నిపుణుల ద్వారా స్టెమీ విధానంలో రూ.45,000 విలువ చేసే ఉచిత ఇంజెక్షన్ చికిత్సను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా సుమారు 4 వేల మంది రోగులు ప్రాణాపాయ పరిస్థితుల నుంచి కోలుకున్నారని ఆయన వివరించారు. పీహెచ్‌సీ స్థాయిలో స్టెమీ విధానం అమలుకు స్పెషలిస్టు వైద్యులు అవసరం ఉందని, పీహెచ్‌సీలలో వారు లేనందున అక్కడ ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం కష్టమవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల మాతృత్వ మరణాలు 38.8% నుంచి 30%కు తగ్గాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

# ఆయుధాలు అప్పగించాలి.. భూపతికి మావోయిస్టు కేంద్ర కమిటీ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: సీనియర్ మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్ ఎలియాస్ భూపతిపై మావోయిస్టు కేంద్ర కమిటీ కీలక చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా పేర్కొంటూ.. ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేకపోతే వాటిని పీపుల్స్ గెరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. ఇటీవల ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హెూదాలో మల్లోజుల వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనను కేంద్ర కమిటీ తప్పుబట్టింది.
పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర కమిటీ ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. భూపతి.. సీనియర్ మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు ఎలియాస్ కిషన్‌జీకి తమ్ముడు

# 'గ్రూప్- 1 తీర్పు'పై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలు



మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# కృష్ణా ట్రైబ్యునల్‌లో సమర్థమైన వాదనలు వినిపిస్తాం: ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి
ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ దిల్లీ వెళ్లారు. ట్రైబ్యునల్ ముందు రాష్ట్ర వాదనలు స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధిస్తామన్నారు.
"కృష్ణా జలాల్లో మనకు రావాల్సిన వాటా తప్పక రావాల్సిందే. ట్రైబ్యునల్ ముందు రాష్ట్రం తరఫున వైద్యనాథన్ వాదనలు వినిపిస్తున్నారు. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్-2 ఉమ్మడి రాష్ట్రానికి 1050 టీఎంసీలు కేటాయిచింది. ఇప్పుడు కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 70 శాతం కేటాయించాలని వాదనలు వినిపిస్తున్నాం. సాగుభూమి, నదీ పరివాహకంలో జనాభా ఆధారంగా అధిక వాటా కోరుతున్నాం. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగింది. కేవలం 299 టీఎంసీలకు అంగీకరిస్తూ అప్పటి కేసీఆర్ ప్రభుత్వం సంతకం చేసింది. ఈ చర్యతో రాష్ట్రానికి పదేళ్లుగా అన్యాయం జరుగుతోంది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 780 టీఎంసీలను కోరుతోంది"
"ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను బేసిన్ అవతలకు తరలిస్తోంది. అల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకుని తీరుతాం. తెలంగాణ జల హక్కులను కాపాడేందుకు ఎవరితోనైనా పోరాడుతాం" అని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు"

# భాజపాలో చేరిన సినీనటుడు వరుణ్ సందేశ్ తల్లి

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: సినీనటుడు వరుణ్ సందేశ్ తల్లి డాక్టర్ రమణి భాజపాలో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆమెకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణి మాట్లాడుతూ సమాజసేవ చేయడం అంటే తనకు చాలా ఇష్టమన్నారు. హిందుత్వం అంటే తమ కుటుంబానికి ఇష్టమని.. అందుకే భాజపాలో చేరినట్లు చెప్పారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## జీఎస్టీ తగ్గింపు ఫలితాలపై జనం ఆరా.. చాలా చోట్ల కానరాని ధరల బోర్డులు

మొదటిపేజీ తరువాయి
'వస్తు, సేవల పన్ను' (జీఎస్టీ) తగ్గింపు, మార్పులు సోమవారం నుంచే అమలులోకి వచ్చాయి. దీంతో పలు వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయని వినియోగదారులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో దుకాణాలకు జనం రాక పెరిగిందని అంచనా. కొనేవారికంటే ధరల తగ్గింపుపై ఆరా తీసే వారే అధికంగా కనిపిస్తున్నారని దుకాణదారులు చెబుతున్నారు. జీఎస్టీ సవరణల మేరకు.. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పాత, కొత్త ధరల బోర్డులను దుకాణాల ముందు ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించింది. కానీ చాలాచోట్ల ఇంకా అలాంటి ఏర్పాట్లు కనిపించడంలేదు. కార్లు, బైక్‌ల షోరూముల ముందు మాత్రం జీఎస్టీ మార్పులతో ఎంత ఆదా అవుతుందనేది అంకెలతో సహా ప్రదర్శిస్తున్నారు. ఆరోగ్య బీమా ప్రీమియంపై జీఎస్టీ తొలగించారని పాలసీదారులకు బీమా కంపెనీలు ఇప్పటికే సంక్షిప్త సందేశాలు పంపడం ప్రారంభించాయి. ప్రజలు అధికంగా వినియోగించే నిత్యావసర సరకులపై జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి ప్రభుత్వం తగ్గించింది. కానీ తగ్గింపు వివరాలు కిరాణా దుకాణాల ముందు కనిపించడంలేదు. నెయ్యి, వెన్న, పనీర్ వంటి ఉత్పత్తులపై తగ్గిన జీఎస్టీ రేట్లను తెలంగాణ విజయ డెయిరీ తాజాగా విడుదల చేసింది. పనీర్‌పై గతంలో జీఎస్టీ 5 శాతం ఉండగా, సోమవారం నుంచి దాన్ని పూర్తిగా తొలగించారు. పాత ధర పనీర్ కిలోకి రూ.480 ఉండగా, జీఎస్టీ రద్దుతో రూ.465కి విక్రయించాలని అన్ని విక్రయకేంద్రాలకు విజయ డెయిరీ ఆదేశాలు జారీ చేసింది. కిలో ఆవు నెయ్యి ఇంతకుముందు రూ.690 ఉండగా, ఇప్పుడు రూ.650కి తగ్గింది. పాత, కొత్త ధరల బోర్డులను దుకాణాల ముందు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు ఆదేశాలిచ్చామని, ఇలా ఏర్పాటు చేశారా లేదా అనేది తనిఖీలు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించామని రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ

# విప్రో క్యాంపస్ నుంచి వాహనాలను అనుమతించండి

ఐటీ సంస్థలకు నెలవైన బెంగళూరులోని ఔటర్ రింగ్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండడంపై ప్రయాణికులు, పౌర సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బెంగళూరులో రోడ్ల పరిస్థితిపై 'బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ పెట్టిన పోస్టు తీవ్ర చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. 'గతంలో ఇంటినుంచి కార్యాలయానికి వెళ్లి రావడం తేలికగా ఉండేది. ఇప్పుడు అది కఠినంగా మారిపోయింది. ఆఫీసుకు రావాలంటే మా ఉద్యోగులకు గంటన్నర పడుతుంది. రహదారులన్నీ గుంతలు, దుమ్ముతో నిండిపోయాయి. గత ఐదేళ్లలో ఈ పరిస్థితుల్లో మార్పేమీ రాలేదు. మేము ఇక్కడినుంచి వెళ్లిపోదామని నిర్ణయించుకున్నాం' అంటూ రాజేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్టుపై పలువురు నేతలు సైతం స్పందిస్తుండడంతో రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.
బెంగళూరులో గుంతల రోడ్లపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ ని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బెంగళూరులోని అన్ని రహదారులపై మరమ్మతులు చేయడానికి అధికారులకు నెల రోజుల గడువు విధించారు. గడువు లోపు పనులు పూర్తి చేయకపోతే చీఫ్ ఇంజినీర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఎం హెచ్చరించారు. ఈ క్రమంలోనే తాజాగా విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీకి లేఖ రాశారు.

# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృథా

మొదటిపేజీ తరువాయి
బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు



మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు.అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

# మేడారం ఆలయు
## అభివృద్ధిలో ఖర్చుకు వెనుకాడం

మొదటిపేజీ తరువాయి
మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం డిజైన్లను విడుదల చేశారు. కొత్తగా రిలీజ్ చేసిన డిజైన్ లో ఆలయంలో ముందుగా ప్రవేశ మార్గంలో కళాతోరణం ఉంది. లోపల సమ్మక్క,సారక్క దేవతలు కొలువుదీరిన గద్దెల ప్రాంగణంలోనే ఒకే వరుసలో గద్దెల పగిడిద్దరాజు గోవిందరాజు, ప్రతి రూపాలకు గద్దెలు నిర్మించనున్నారు.
పూజారుల సూచనలతో నాగులమ్మ గద్దె నిర్మాణం చేయనున్నారు. దీనిద్వారా జాప్యం లేకుండా అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుంది. జాతర టైంలో సులభంగా గద్దెల దగ్గరకు చేరుకోవడానికి 4 వైపులా క్యూ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. 1986 తర్వాత మేడారం గద్దెల ప్రాంగణం ఆధునీకరణ జరగనుంది.గద్దెల అభివృద్ధికి రూ.58.2 కోట్లు, గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ.6.8 కోట్లు, జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ.39 కోట్లు, భక్తుల వసతి కోసం రూ.50 కోట్లు, రోడ్ల అభివృద్ధికి రూ.52.5 కోట్లు, మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనుంది ప్రభుత్వం. మేడారం అభివృద్ధిలో పూజారులను భాగస్వాములను చేయనుంది ప్రభుత్వం. మహా జాతరకు ప్రజా ప్రభుత్వం రూ.150 కోట్లు కేటాయించింది. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని చెప్పింది. మేడారం అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రకృతి వైపరిత్యాలను తట్టుకునేలా రాతికట్టడాలు నిర్మించాలని ఆదేశించారు.

## రైల్వే సరికొత్త సిగ్నలింగ్ వ్యవస్థ.. తగ్గనున్న ప్రమాదాలు

దిల్లీ: దేశవ్యాప్తంగా రోజూ లక్షలాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తోన్న రైల్వేశాఖ చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ పాత విధానంలోనే సిగ్నలింగ్ వ్యవస్థను అమలు చేస్తోంది. దీని వల్ల ఓ ట్రాక్‌పై ఓ రైలు స్టేషన్ నుంచి బయలు దేరి తర్వాతి స్టేషన్‌ను దాటే వరకు ఆ మార్గంలో మరో రైలును అనుమతించరు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతుంటారు. ఈ విధంగా రైలు ప్రయాణాల్లో ఆలస్యాన్ని నివారించడానికి రైల్వేశాఖ సరికొత్త ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ను అందుబాటులోకి తెస్తోంది.
దీనిపై రైల్వే అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ..కొత్త సిగ్నలింగ్ వ్యవస్థలో ఒక స్టేషన్ నుంచి మరొక స్టేషన్‌కు క్రమం తప్పకుండా సిగ్నల్స్ చేరుతాయన్నారు. దీని వల్ల ఒక రైలు సిగ్నల్‌ను దాటగానే.. మరో రైలు సిగ్నల్‌ను అందుకొని ట్రాక్‌పైకి వస్తుందన్నారు. గతంలో మొదటి రైలు బ్లాక్ సెక్షన్‌ను దాటే వరకు మరొక రైలును అనుమతించే అవకాశం ఉండేది కాదన్నారు. కొత్త వ్యవవస్థ తో తక్కువ సమయంలో ప్రయాణికులకు ఎక్కువ రైళ్లను అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు. ఆటోమేటిక్ వ్యవస్థ వల్ల రైలు ప్రమాదాలు కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. ఇటీవల ప్రయోగపూర్వకంగా తూర్పు కోస్ట్ రైల్వే తాల్చేర్-పరదీప్ ఫ్రైట్ కారిడార్‌లోని కటక్-పరదీప్ ప్రాంతాల మధ్య ఈ అత్యాధునిక సిగ్నలింగ్ వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించింది. ఈ ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ వల్ల రైల్వే సేవల కోసం మానవులపై ఆధారపడడం తగ్గడమే కాకుండా.. ప్రయాణికుల భద్రత, రైలు ప్రమాదాల తగ్గుదల, రైళ్లు ఆలస్యం కాకుండా సరైన సమయానికి గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం వంటి లాభాలు ఉంటాయని రైల్వే అధికారి నవీన్ కుమార్ తెలిపారు. వాణిజ్యానికి సంబంధించిన ఎగుమతులు, దిగుమతులు త్వరితగతిన జరగడంతో దేశ ఆర్థిక పరిస్థితి సైతం మెరుగవుతుందన్నారు.

# కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ రైతాంగానికి కష్టాలు ప్రారంభమైనాయి

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**

రైతుల పాలిట రాక్షస ప్రభుత్వం గా మారింది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న సన్నా చిన్నకారు రైతుల పొట్టలుకొట్టి కేవలం ఆ వృత్తి పైన ఆధారపడి కాయకష్టం చేసుకుని చాలీచాలని బ్రతుకులతో కుటుంబాలను పోషించుకోలేక పిల్లలను చదివించుకోలేక అన్నము రామచంద్రా అని బతుకు ఈడ్చుకోస్తున్న అన్నదాతల భూములను అక్రమంగా రైతుల ఆమోదం లేకుండా అన్యాయంగా ప్రభుత్వ బలగాలతో బలవంతంగా లాక్కొని అదేక పథకాల పేరుతో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు. త్రిబుల్ ఆర్ రోడ్ 765 గ్రిడ్ అని వేలాది ఎకరాలు కొల్లగొట్టి ప్రభుత్వం లో ఉన్న పెద్దలకు లబ్ధి కలిగించడానికి ఈ రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజా స్వామీకంగా ఒక



దుర్మార్గ పాలన కొనసాగిస్తుంది కల్వకుర్తి నియోజకవర్గంలో కడ్తాల్ మాడ్గల్ ఆమనగల్ తలకొండపల్లి మండలాలలో త్రిబుల్ ఆర్ నిర్మాణంలో గతంలో నిర్ణయించిన అలైన్మెంట్ ను మార్చు తూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్ద నాయకుల రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులకు లబ్ధి చేకూర్చే విధంగా కనీస ప్రామాణికాలు నిబంధనలు పాటించకుండా చిన్న సన్న కారు పేద రైతుల భూములను కొల్లగొట్టి వారి జీవనోపాధికి భంగం కలిగిస్తూ కుటుంబం బజారున నిర్దాక్షణంగా పడవేయడం జరుగుతుంది ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చెప్పినప్పటికీ ఈ ప్రభుత్వం పెద్దల పక్షాననే ఉంటూ వారికి లబ్ధి చేకూర్చడానికి పేదల పొట్ట కొట్టడానికి కంకణం కట్టుకుంటుంది ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం పై తేదీ 25-09-2025 గురువారం మధ్యాహ్నం 1.00 గంటలకు తెలంగాణ భవన్ హైదరాబాద్ లో పై నాలుగు మండలాల బాధిత రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల రామారావు గారు మంత్రులు మాజీ మంత్రులు సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ టి హరీష్ రావు గారు హాజరై బాధితుల పక్షాన తదుపరి కార్యాచరణ నిర్వహించనున్నారు కావున బాధిత రైతులు కార్యక్రమంలో పాల్గొనగలరని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 23**



శృంగేరి పర్యటన విషయాలను,జిల్లాలో పలు అంశాలను ముఖ్యమంత్రి కి వివరించిన విప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి గార్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ చర్చించడం జరిగింది..

# శ్రీ కనకదుర్గ తల్లి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి శ్రీ కనకదుర్గమ్మ ఆలయం నందు హుజూర్నగర్ లో వేంచేసియున్న స్వయం వ్యక్త కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు కనకదుర్గ సేవ సమాజం వారు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు 23/09/2025 మంగళవారం రెండవ రోజు అమ్మవారిని ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని నరసింహాచార్యులు శ్రీ గాయత్రీ దేవి రూపంలో అలంకరింపజేసి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు ముఖంలో అగ్ని శిరస్సున బ్రహ్మ హృదయంలో విష్ణు శిఖలో రుద్రుడు కొలువుదీరిన విధంగా అమ్మవారు



దర్శనం ఇచ్చారు సర్వతత్వ వందే గాయత్రి వేద మాతరం అని నిత్యం స్తుతిస్తే అమ్మవారు మన బుద్ధిని సన్మార్గం వైపు నడిపిస్తుందని తెలియజేసినారు రాత్రి అమ్మవారిని అనేక మంది భక్తులు దర్శించుకున్నారు శ్రీ అన్నమయ్య భజన మండలి సభ్యులు బాచిమంచి కొండయ్య చప్పిడి బిక్షం ఆకుల రాము ఆలపించిన భక్తి గీతాలు భక్తుని విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కోటా సూర్యప్రకాష్ వీర్లపాటి రమేష్ దాసా నాగేశ్వరరావు గుండా రమేష్ కొట్టు రాము కామిశెట్టి కిరణ్ ముక్కా ధణేష్ చారి రమణ పుష్ప సుబ్బమ్మ అనేకమంది పాల్గొన్నారు సాయంకాల అర్చన పూజా కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదం కనకదుర్గ సేవా సమాజం సభ్యులు నిర్వహించినారు.

# జయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న మీడియా మిత్రులు

**జగిత్యాల సెప్టెంబర్ 23 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో దుర్గ దేవి రెండో రోజు అమ్మవారు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కళాశాలకు మతాలచే కుంకుమ పూజ నిర్వహించబడినది.అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము పంపిణీ చెయ్యడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

- **ప్రముఖ నాయకుడు సాతూరి చంద్రమౌళికి ఘన సన్మానం.**

**జనసముద్రం న్యూస్ 23 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**



అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం తరపున ప్రముఖ నాయకుడు సాతూరి చంద్రమౌళికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ సాధారణ సభ్యునిగా ప్రారంభించి మండల, జిల్లా అధ్యక్షుడిగా అంబేద్కర్ సిద్ధాంతాలను గ్రామాలకు చేర్చిన చంద్రమౌళి సేవలు ప్రశంసనీయం. అగ్రవర్ణ దాడులను అడ్డుకోవడంలో ముందుండి పోరాడారు. యువతలో సమానత్వం, విద్య, హక్కుల సాధనకు కృషి చేశారు.అని కొనియాడారు. ఈ వేడుకలో సంఘ నాయకులు, సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సే ప్రతి ఎన్ఎస్ఎస్ వలంటీర్ ప్రథమ కర్తవ్యం

- **డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ లో ప్రిన్సిపాల్ సదానందం సందేశం**

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**

మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జమాల్లపల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం (23.9.2025)నాడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం ప్రారంభించారు. గ్రామంలో నెలకొన్న అనేక రుగ్మతలను తొలగించడం కోసం అందులో ముఖ్యంగా ఈ మధ్యకాలంలో యువత వ్యసనాలకు లోన్ కావడానికి కారణమైన డ్రగ్స్ మహమ్మారిని నియంత్రించడం కోసం, అవగాహన కల్పించడం కోసం, పర్యావరణ పరిరక్షణ సామాజిక లక్ష్యంగా, విద్య యొక్క ప్రాధాన్యత తెలియజేయడం కోసం, ఆడపిల్లల విద్య ప్రాముఖ్యతను వివరించడం కోసం గ్రామ ప్రజల అందరికీ అవగాహన కల్పించడం కోసం ఈ ర్యాలీని చేపట్టి జమాండ్లపల్లి గ్రామంలోని వాడవాడలో నినాదాలు చేస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హోరెత్తించారు. వీరి నినాదాలతో గ్రామ ప్రజలందరూ కూడా ఎక్కడెక్కడో



వారందరూ రోడ్లపైకి వచ్చి ఆసక్తిగా తిలకించడం జరిగింది. ఈ ర్యాలీ ఎన్ఎస్ఎస్ శిబిరం వద్ద నుంచి ఈ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీ ముగింపులో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కళాశాల ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని వారి జీవిత లక్ష్యాలు నెరవేర్చుకున్నప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అయితే ఈ మధ్యకాలంలో మీడియా ప్రభావంతో సెల్ ఫోన్ ప్రభావంతో ఆకతాయిగా తయారవుతున్నారని, అదే సందర్భంలో మత్తు పానీయాలకు ముఖ్యంగా డ్రగ్స్ కు ఆల్కహాల్ కు అలవాటు పడుతున్నారని దాని ద్వారా వారి శక్తి ఎంతో నిర్వీర్యమై సమాజానికి చీడపురుగుల్లా తయారవుతూ విలువలు కోల్పోతున్నారని, జీవితాన్ని నాశనం చేసుకుంటారని చేసుకుంటున్నారని, వారికి అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశం గా ఈ ర్యాలీ నిర్వహించినందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ప్రోగ్రాం ఆఫీసర్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ అధ్యాపకులు చొప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారి అంతు చూడడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శక్తి వంచన లేకుండా శ్రమించాలని, ఈరోజు ప్రారంభమైన అవగాహన ఇంటికెళ్లాక తమ ఊర్లోని మరియు తమకు తెలిసిన బంధువులందరికీ ఈ అంశాలపై అవగాహన కల్పిస్తూ జాగృతం చేయాలని సూచించారు.తెలుగు అధ్యాపకురాలు భార్గవి మాట్లాడుతూ ఈ శిబిరంలో అమ్మాయిలందరూ సమాజాభివృద్ధి కోసం పాటుపడుతున్నందుకు అభినందనలు తెలియజేస్తూ, చెడు అంశాల పట్ల ఆకర్షితులు కాకుండా దిశా నిర్దేశం ఎవరికి వారు చేసుకోవాలని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ స్వాతి మాట్లాడుతూ సమాజంలో తమ వంతు పాత్రను దిగ్విజయంగా నిర్వహించడానికి ఎన్ఎస్ఎస్ క్యాంపులో పఎం పాల్గొన్న వారందరూ ఆదర్శప్రాయలని, ముందు ముందు కూడా జీవితంలో ఇదే విధమైన ఆదర్శాలను కొనసాగిస్తూ సమాజానికి మార్గదర్శకులుగా వాలంటీర్లు నిలవాలని ఆశిస్తున్నానని అప్పుడే నిజమైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా తమ కర్తవ్యం నిర్వహించినట్టు అను తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది బుడమ రవి, 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలి

- **బట్టుపల్లి అనురాధ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.23)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



పొదుపు సంఘాలతో సంబంధం లేకుండా మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దసరా పండుగ సందర్భంగా మహిళలకు ఇస్తామన్న చీరలను పొదుపు సంఘాల మహిళలకు మాత్రమే చెప్పడం సరైనది కాదని,చాలామంది మహిళలు పొదుపు సంఘాలలో లేరని వారిని కూడా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకోవాలని,ప్రతి ఒక్క మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు చేనేత చీరలు పంపిణీ చేస్తామని చెప్పి నాసిరకమైనటువంటి చీరలను ఇచ్చిందని,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరను ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలని కోరారు.

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు: ప్రస్తుత పాలకుల బాధ్యత తీర్చుకోవాలి!

- **సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న...**

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గోపల గిరి క్రాస్‌లో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు వెంటనే కేటాయించాలని, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో "అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం" అని హామీలు చేసిన ప్రస్తుత పాలకులు ఈ వాగ్దానాలను అమలు చేయలేకపోతున్నారు., ఇది పేదలపై మోసం అని ఘాటుగా ఆరోపించారు. ఈ ఇళ్లు నిర్మాణం




పూర్తయి దాదాపు 3సంవత్సరలు గడిచినా,కూడా అవి ఖాళీగా పడి ఉండటం, అర్హులైన పేదలకు కేటాయించకపోవటం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన లింగన్న మాటల్లో, "ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి కాకుండా, రాజకీయ లాభాలకు మాత్రమే పనిచేస్తోంది. ఈ ఇళ్లను రాజకీయ కార్పొరేటర్లకు, పార్టీ కార్యకర్తలకు కేటాయించే ప్రణాళికలు ఉంటే, అది పూర్తిగా అనైతికం. ప్రస్తుత పాలకుర్తి.ఎమ్మెల్యే తమ బాధ్యత తీసుకొని, అర్హులైన నిరుపేదలకు వెంటనే ఈ ఇళ్లు కేటాయించాలి. లేకపోతే, ప్రభుత్వంపై ఒత్తిడి చేసి, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలి" అని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను తీవ్రంగా పరిగణించకపోతే, పార్టీ స్థాయిలో విస్తృత పోరాటాలు, ఆందోళనలు చేపట్టాలని హెచ్చరించారు. పేదల హక్కుల కోసం పోరాడటం మాత్రమే మా లక్ష్యమని, రాజకీయాలు ప్రజల సేవకు మాత్రమే ఉండాలని లింగన్న పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు దృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ నాయకులు చిర్ర యాకన్న, ఎస్.కె సాజన్ పాషా,సంపత్, దొనికే ఎల్లయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మబండ హిందు స్మశానవాటిక సుందరికరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 24**



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ హిందు స్మశానవాటిక లో సుమారు యాభై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫారం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను మరియు సుమారు కోటి రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిట్టింగ్ గ్యాలరీ, పూజగది, సెక్యూరిటి రూమ్ మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి గ్రేవీయర్డ్ లో పాదయాత్ర చేసి అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందు స్మశానవాటికలో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, టాయిలెట్ బ్లాక్ మరియు సిట్టింగ్ గ్యాలరీ, పూజగది నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. అదేవిధంగా వాచ్ మాన్ రూమ్స్ మరియు పూజగది నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, మహేష్, సిద్దయ్య, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నేళ్లు ప్రజలపై జీస్ట్ భారం మోపి

- ఇప్పుడు మోడీ బిజెపి సర్కార్ సంబరాలు అనడం విడ్డూరం
- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ కౌన్సిల్ సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు వెలుగు శ్రావణ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లు ప్రజలపై జిఎస్టి భారం మోపి ఇప్పుడు సంబరాలు అనడం విడ్డూరం అన్నారు గత పది ఏళ్లలో పన్నుల పేరు మీద టాక్స్ ల పేరు మీద దేశ ప్రజలపై కోట్ల రూపాయల భారం వేసి ఇప్పుడు సంబరాలు చేసుకోవడం అని మోడీ అనడం సిగ్గుచేటు అన్నారు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాడన్నారు దేశ సంపదను ఆదాని అంబానీ లకే దోచిపెడుతున్నాడు అన్నారు ప్రభుత్వ రంగ





సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నాడు అన్నారు పదేళ్ల మోడీ పాలనలో దేశ ప్రజలందరూ సంతోషంగా లేరన్నారు మోడీ శకం పూర్తవుతుందని అందుకే జిఎస్టి వీరా సంబరాలు చేసుకోవాలని కల్లబొల్లి మాటలు చెబుతున్నాడు అన్నారు మోడీ నిజస్వరూపం దేశ ప్రజలకు తెలిసిపోయిందని ఇక మోడీ పతనం తప్పదు అన్నారు రాష్ట్రాలకు యూరియా సరఫరా కోటా ప్రకారం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడన్నారు ముఖ్యంగా తెలంగాణలో రైతులను నడ్డి విరిచిన మోడీ పతనం ప్రారంభమైందన్నారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల ఆంక్షలు సడలించి అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు ఎంతోమంది అర్హులు కోరీల పేరుతో ఇందిరమ్మ ఇల్లు లిస్టులో పేరు ఉన్న కూడా కట్టలేకపోతున్నారని అధికారులు ముఖ్యంగా ప్రభుత్వం ఆంశాలను ఎత్తివేసి జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలన్నారు సెప్టెంబర్ 25న భారత



కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం రోజున బతుకమ్మ 5వ రోజు సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయం ముందట ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహిస్తున్నట్టు వేలాదిగా ప్రజలు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు మానుకోట మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఉన్నాయని పండుగలు నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని ప్రధాన ఏరియాలలో లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ వీరవెల్లి రవి , ఎండి మహమూద్ ఆబోతు జలగం ప్రవీణ్ మంద శంకర్ ఎర్రో జు పద్మ నాంచారి దాసు చిట్టి మల్ల రామచంద్రు బేతమల్ల శ్రీనివాస్ అల్లి వేణుగోపాల్ రెడ్డి దిడ్డి నరసయ్య సింగు శ్రీనివాస్ తోట రమేష్ ఉస్మాన్ తండ శ్రీనాథ్ బొమ్మన లాలు బల్లెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూములు లాక్కోవద్దు తుమ్మల వీరారెడ్డి

- రింగ్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్

**చింతపల్లి, సెప్టెంబర్ 23 (జనసముద్రం న్యూస్)**

ట్రిబుల్ ఆర్ పేరుతో పేద రైతుల భూములు బలవంతంగా గుంజుకుంటే ఊరుకోమని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మంగళవారం కురంపల్లి, కిష్టరాంపల్లి గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులను ఆయన కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్ కోసం ఇప్పటికే మూడుసార్లు అలైన్మెంట్ మార్చడం వల్ల చిన్న చిన్న కౌలు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఎకరా, రెండు ఎకరాల భూములపై



ఆధారపడే రైతుల జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పేదల భూములు లాక్కొని పెద్దల భూములకు విలువలు పెంచే విధంగా ప్రాజెక్టులు చేపడుతున్న ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలి. లేకుంటే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆయన హెచ్చరించారు.2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు మూడింతలు చెల్లించాల్సి ఉందని, భూములు కోల్పోతున్న కుటుంబాలకు కనీసం ఒకరికి ఉద్యోగం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని డిమాండ్



చేశారు. రైతులు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాంటి పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, మండల కార్యదర్శి ఊడుగుండ్ల రాములు, నాయకులు పోతే యాదయ్య, బ్రహ్మం, కడారి కృష్ణయ్య, వెంకటేశం, శ్రీనివాసు, రవి, అంజయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న సింగరేణి కార్పొరేట్ జిఎం కు సన్మానం

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని పరిపాలన భవనంలో గల కాన్ఫరెన్స్ హాల్ యందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈనెల 30 న పదవీ విరమణ పొందుతున్న కార్పొరేట్ జనరల్ మేనేజర్ (వర్క్ షాప్ మరియు ఎనర్జీ మేనేజ్మెంట్) శ్రీ పీ. ఫిట్జరాల్డ్ జేసురత్నం ను ఎస్టిపిపి అధికారులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టిపిపి అధికారులు శ్రీ ఫిట్జరాల్డ్ జేసురత్నం తో కలిసి పనిచేసిన అనుభవాలను పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈడి ఎస్టిపిపి శ్రీ సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ శ్రీ ఫిట్జరాల్డ్ జేసురత్నం గారు



సింగరేణికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఎస్టిపిపి జిఎం శ్రీ కే శ్రీనివాసులు , మాట్లాడుతూ శ్రీ ఫిట్జరాల్డ్ జేసురత్నం గారు జిఎం ఎనర్జీ మేనేజ్మెంట్ గా ఉంటూ సింగరేణికి అలాగే జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కి ఎన్నో రకాలుగా సేవలు అందించారని తెలిపారు. పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని తెలుపుతూ వారి శేష జీవితం సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి , జిఎం ఎస్టిపిపి శ్రీ కె శ్రీనివాసులు , జిఎం (పిసిఎస్ మరియు ఓ అండ్ ఎం )శ్రీ ఎం నరసింహా రావు , ఏజీఎం ఫైనాన్స్ శ్రీ మురళీధర్ , ఏజీఎం (ఈ %ఆ% ఎం) శ్రీ మదన్మోహన్ , డిజిఎం (సివిల్) శ్రీ ఆజాజిల్లా ఖాన్ , డిజిఎం(ఐఈడి ) శ్రీ ఎం ప్రభాకర్ రావు , డీజీఎం (ఈ %ఆ% ఎం )శ్రీ పంతుల , డీజీఎం( పర్సనల్) శ్రీ డి కిరణ్ బాబు పాల్గొన్నారు

# రిలే నిరాహార దీక్ష చేపట్టిన రైతుల సమస్యను జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలియజేసిన చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.23) జనసముద్రం న్యూస్**

ఘట్ కేసర్ రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న రైతులను వెంటతీసుకోని వెళ్లిన మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కార్యాలయంలో కలిసిన ఘట్కేసర్ మండల రైతుల సాధన సమితి సభ్యులు వారి సమస్యలను మంత్రికి వివరించడం జరిగింది.దీని పై మంత్రి స్పందించి రైతుల రుణ మాఫీ సమస్యను ఆర్థిక శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకోవెళ్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి,వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి,మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,సహకార బ్యాంకు డైరెక్టర్



ఎస్.లక్ష్మారెడ్డి,సహకార బ్యాంకు డైరెక్టర్ గోపు బాలరాజు యాదవ్ ,మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు కాలేరు రామోజీ,బొక్క కృష్ణారెడ్డి,బొక్క రవీందర్ రెడ్డి,వేముల మహేశ్వర్ గౌడ్,రైతు సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

# బొక్క జైపాల్ రెడ్డి సహకారంతో కార్యకర్తకు ఆర్థిక సహాయం

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.23) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకులు బండారి మల్లికార్జున్ అనారోగ్య కారణంగా చికిత్స కోసం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి సహకారంతో రూ.15000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోరుకంటి బాలచందర్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బెజవాడ సతీష్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ నరేందర్ నాయక్,బిఆర్ఎస్ మండల నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,యూత్ వింగ్ నాయకులు జక్కి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయా దేవాలయంలో గాయత్రి దేవిగా అమ్మవారి అలంకారణ

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్**



దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా 2వరోజు గాయత్రి దేవిగా అమ్మవారు దర్శనం ఇచ్చారు.ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ అర్చన మరియు అమ్మవారికి పూజ కార్యక్రమం గుజ్జరి స్రవంతి ప్రవీణ్ కుమార్ దంపతులు నిర్వహించారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు. ఎంగలి బాలకిష్టయ్య,కార్యదర్శి అవ్వారి శివలింగం, యువజన సంఘం ప్రధానకార్యదర్శి చెరుకు రవి,కార్యదర్శి గుద్దేటి మహేష్, మహిళసంఘం అధ్యక్షురాలు.అప్పం అలివేలు, సంఘం నాయకులు ఎంగలి యాదగిరి, మసున గిరి,అవ్వారి బిక్షపతి,మసున మురళీధర్,ఎంగలి ప్రసాద్,ఎంగలి శ్రీధర్,అవ్వారి పాండు,బావాండ్ల రమేష్,మసున శ్రీను,కోట రాఘవేందర్,బావాండ్ల శంకర్, భీమనపల్లి రమేష్,చెరుకు యాదయ్య, జల్దశ్రీను, సిరందాసు జగదీష్, భక్తులు, మహిళలు, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంని మర్యాదపూర్వకంగా కలిసిన పొట్టోల శ్యామ్ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.23) జనసముద్రం న్యూస్**



భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి బీబీనగర్ మండలానికి చెందిన పలు సమస్యలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురుకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# జైపూర్ తహసిల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23:**



జైపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజున బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. జైపూర్ తహసీల్దార్ వనజా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూలతో తమ బతుకమ్మలను అందంగా అలంకరించారు. రంగు రంగుల పూలతో నిండిన ప్రాంగణంలో సంప్రదాయ బతుకమ్మ పాటలు, నృత్యాలతో ఉత్సవ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జైపూర్ తహసీల్దార్ వనజా రెడ్డి మాట్లాడుతూ %-% "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక. ప్రకృతిని ఆరాధించే అద్భుతమైన సంప్రదాయం ఈ బతుకమ్మలో ప్రతిబింబిస్తుంది. పువ్వులను పూజించడం ద్వారా మనం ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. బతుకమ్మ పండుగ సమాజంలో ఐక్యత, ఆనందాన్ని పెంపొందించే వేడుక" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి రావు, ఐకేపీ మహిళా సంఘ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. మహిళలు వలయంగా చేరి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ సంప్రదాయ గీతాలను ఆలపించారు. తరువాత పాల్గొన్న మహిళలకు బహుమతులు పంపిణీ చేయగా, పిల్లలకు మిఠాయిలు పంచారు. స్థానిక ప్రజలు ఈ వేడుకలో భాగస్వామ్యమై ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

# పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.23) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు మండల పార్టీ అధ్యక్షులు సురుకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన గ్రామ పాలన అధికారులు

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్.23**



మహబూబాబాద్, జిల్లా లో ప్రభుత్వం నూతనంగా నియమించిన గ్రామ పాలన అధికారులు భాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను తన చాంబర్ లో కలిసి పూల మొక్క ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామపాలన అదికారులుగా విధులలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

# వైద్యురాలుపై వేటు

- గర్భిణి మృతిపై విచారణ జరిపి చర్యలు తీసుకున్న వైద్య విచారణ బృందం
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హితవు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 23)**
తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని గల మాత శిశు ఆసుపత్రి వైద్యురాలు పై వైద్య విచారణ బృందం విచారణ జరిపి వేటు వేశారు.కొడంగల్ నియోజకవర్గం



రావులపల్లి గ్రామానికీ చెందిన అఖిల అనే గర్భిణి గత ఆదివారం ఆసుపత్రికి ప్రసవానికి వచ్చి మృతి చెందిన విషయం తెలిసిందే గర్భిణి ని అఖిల తల్లితండ్రులు రొండో కాన్పు కోసం ఆదివారం రాత్రి ఎ%శీ%సిహెచ్ ఆసుపత్రి కి తీసుకోని వచ్చారు.అర్ధరాత్రి ఆసుపత్రికి వచ్చిన ఉదయం వరకు ఎవ్వరు పట్టించుకోలేక పోవడంతో తెల్లవారు జామున అఖిల మృతి చెందిందనీ కుటుంబీకులు ఆంధోళన చెసారు.ఈ సంఘటనపై ఉన్నతాధికారుల విచారణ బృందం ఆసుపత్రిలో సంఘటనకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అఖిలను ఆసుపత్రికి తీసుకోని వచ్చినప్పటి నుండి మరణించే ముందు వరకు ఏం జరిగిందని సంబంధిత వైద్యురాలు,సిబ్బంధి విచారణ జరిపారు.పలు వివరాలు సేకరించారు.ఇందులో వైద్యురాలు మంజుల విధుల పట్ల నిర్లక్ష్యం వహించినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు.ఈ మేరకు డాక్టర్ మంజుల ను విధుల్లో నుండి తొలగించేందుకు నిర్ణయించారు.అదేవిదంగా ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడంలో ఎవ్వరు నిర్లక్ష్యం వహించిన కటిన చర్యలు తప్పవని తేలిపారు

## జగ్దేవ్ పూర్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం....

- భువనగిరి పుర ప్రముకులతో అన్ని పార్టీల నాయకులతో సమావేశం...
- ట్రాఫిక్ జాం ఎక్కడైతే జరుగుతున్నాయో ఆ ప్రాంతం రోడ్డు విస్తరణ....

**సెప్టెంబర్ 23: (జనసముద్రం న్యూస్)**
భువనగిరి పట్టణంలోని జగ్దేవ్ పూర్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , మున్సిపల్ కమీషనర్ రామలింగం మున్సిపల్ డిఈ, ఇతర అధికారులు పాల్గొన్నారు.జగ్దేవ్ పూర్ చౌరస్థా నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు తిరిగి





పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని ఎక్కువ వర్షాలు పడి గుంతలు ఏర్పడి ప్రణాలు పోతున్నాయని గత వారం రోజుల క్రితం అధికారులతో భువనగిరి పుర ప్రముకులతో అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి దీనిపై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని.రోడ్డు వెంబడి ఆక్రమించి ఉన్న షాప్ లు తీసేయాలని, జీవనోపాది కోల్పోకుండా అంతకు ముందు నిర్మించి ఉన్న షాప్ లు అలానే ఉంటాయన్నారు.ప్రధానంగా ప్రమాదాలు, ట్రాఫిక్ జాం ఎక్కడైతే జరుగుతున్నాయో ఆ ప్రాంతం అంతా రోడ్డు విస్తరణ జరిగిందన్నారు. కాంక్రీటింగ్, బీటీ వేయాల్సి ఉందని.రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్, గ్రిల్స్, ఫుట్ పాత్ ఏర్పాటుచేసి ఇబ్బందులు కలగకుండా అధునాతనంగా చేస్తామని అన్నారు.భువనగిరిని సుందరీకరణ చేస్తామని, ప్రతీ రోడ్డును విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

## భారీ వర్షానికి కూలిన నిరుపేద ఇల్లు.

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం.
- బీజేపీ ఎస్సీ మోర్చా నాయకుడు చెదిరం రాకేష్.

**జనసముద్రం న్యూస్ 23 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామస్థురాలు కొలిపాక సరోజన నివాసం కూలిపోయింది. కూలిన ఇళ్లను బిజెపి మండల



అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ ఆదేశాల మేరకు బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా నాయకుడు చెదిరం రాకేష్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం నిజమైన పేదలను పక్కనబెట్టి తమ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు కేటాయించిందని, ఇప్పటికే ఇండ్లు ఉన్నవారికే మరిన్ని సౌకర్యాలు అందజేసిందని ఆయన మండిపడ్డారు. అసలు నిరుపేదలు ఇంతవరకు ఆశ్రయం లేక నానా ఇబ్బందులు పడుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉందని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి కొలిపాక సరోజనకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని అసలు నిరు పేదలకు చెందాల్సిన హామీలను పక్కదారి పట్టకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది అని రాకేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ మోసం దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( సెప్టెంబర్ 23)**
“డిజిటల్ అరెస్ట్ అనేది పూర్తిగా ఒక సైబర్ మోసం. దీనిని ఎవరూ నమ్మవద్దు అని డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసం అంటే సైబర్ నేరగాళ్లు తాము పోలీస్ అధికారులు, సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది అన్నట్లుగా నటిస్తూ, మీపై కేసు ఉందని భయపెట్టడం, వీడియో కాల్ లో అరెస్ట్ చేస్తున్నాం అని చూపించడం, డబ్బులు బదిలీ చేస్తే తప్పించుకుంటారని మోసం చేయడం వంటి



నేరాలు పెరుగుతున్న నేపద్యంలో ఇలాంటి నేరాలను నివారించడానికి ప్రజలు కు అవగాహన తప్పనిసరి అన్నరు. డిజిటల్ అరెస్ట్ మోసానికి గురైన వెంటనే 1930 నంబర్ కి కాల్ చేస్తే డబ్బు తిరిగి రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది. ఆలస్యం చేస్తే నష్టపోవాల్సిందే అని తెలిపారు.

**డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల ప్రజల కు జిల్లా పోలీసుల సూచనలు:**
1. ఎలాంటి ప్రభుత్వ శాఖలు లేదా పోలీసులు డబ్బులు అడగరు. 2. మీపై కేసులు ఉన్నాయన్న కారణంగా ఎవరైనా వీడియో కాల్ ద్వారా బెదిరిస్తే నమ్మకండి. 3. వెంటనే 1930 నెంబర్ (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) లేదా 100 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. 4. మోసపూరిత కాల్స్, మెసేజెస్, వాట్సాప్ వీడియో కాల్స్ కు స్పందించవద్దు. 5. ఈ రకమైన నేరాల నుండి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైబర్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించుకోవాలి.

## గ్రంథాలయ సంస్థ అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

- అవైస్ చిస్తీ

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు శ్రీ ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి గారి అధ్యక్షతన జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులతో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సమయ పాలన పాటించడం,



గ్రంథాలయ సెస్సు వసూలు, మెంబర్షిప్ డిపాజిట్, గ్రంథాలయ ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవడం, పాఠకులకు కోరిన పుస్తకాలను వెంటనే ఆన్ డిమాండ్ ద్వారా పంపించుట, బిల్డింగ్ రిపేర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుట వంటి విషయాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ ఎం సుధీర్ మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సత్యనారాయణకు “సాహితీ కిరీటి”

**మహబూబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**
మహబూబాద్ జిల్లా తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు కవి రచయిత గుర్రపు సత్యనారాయణకు ప్రతిష్టాత్మక సాహితి పురస్కారం లభించింది తెలుగు భాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం తెలుగు సాహిత్యం తెలుగు కళల పరిరక్షణ కోసం కృషి చేసిన వారికి పురస్కారం ఇవ్వనున్నారు ఈనెల 28న హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరగనున్న పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో ఈ పురస్కారం అందుకొనున్నారు సత్యనారాయణ గతంలో కూడా అనేక ప్రతిష్టాత్మక రాష్ట్ర జాతీయ పురస్కారాలు పొంది ఉన్నారు



## బతుకమ్మ వేడుకలు/పిహెచ్ సి గంగారం

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23 మహబూబాబాద్ జిల్లా**
గంగారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఈ వేడుకలను శ్రద్ధగా చేపట్టి సాంప్రదాయ పాటలతో బతుకమ్మలను ఆడారు.ఈ వేడుకలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రత్యూష ప్రత్యేక అతిథిగా హాజరు సిబ్బందిని ఉత్సాహపరిచారు.ఆరోగ్య కేంద్రం ముందు ఉన్న దుర్గాదేవి అమ్మవారి సమక్షంలో బతుకమ్మను సమర్పించి.సాంప్రదాయ గీతాలు ఆలపించారు.బతుకమ్మ చుట్టూ డాక్టర్ ప్రత్యూష తో సహా సిబ్బంది ఉత్సాహంగా పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని ఐకమత్యం. సంస్కృతి క విలువలను ప్రతిబింబించేలా జరుపుకున్నారు.బతుకమ్మ పండుగతో తెలంగాణ సాంప్రదాయ సాంప్రదాయ సంస్కృతికి ప్రత్యేకతను అందరికీ చాటిచెప్పమని.ప్రతి సంవత్సరం ఇలాంటి ఉత్సవాలు మరింత భక్తి.భరితంగా జరగాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష. రజిత. సుమతి. నాగమణి. నిర్మల. రమాదేవి .భారతి. డాక్టర్ సూర్యం. మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కంకణాల ధశరథమ్మ ప్రథమ వర్ధంతి

- గొల్లపల్లిలో విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**చింతపల్లి, సెప్టెంబర్ 23: (జనసముద్రం న్యూస్)**
చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్ రెడ్డి తల్లి ధశరథమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ధశరథమ్మ కుటుంబం అభిమానులకు ఆత్మీయ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చింతపల్లి మండల బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, వడ్త్య రమేష్ నాయక్, పల్ల ప్రవీణ్ రెడ్డి, స్థానిక కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ తాండూరు నియోజకవర్గం( సెప్టెంబర్ 23)**
అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల్, తాండూరు, పెద్దేముల్, కోట్‌పల్లి మండలాలకు మరియు తాండూరు పట్టణానికి చెందిన 157 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 60,00,000/- (అరవై లక్షల) విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో చెక్కులను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం అని అన్నారు.పెడలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్,తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు కిరణ్ సీనియర్ నాయకులు ఉప్పరి మల్లేశం యువనాయకులు అనిల్ తధితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.23) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో నివసిస్తున్న బొంత అనిల్ కుమార్ వయసు 32 సంవత్సరాలు అనే వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అతను మైసమ్మ గుట్ట నందు రాయి కొట్టు పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.అయితే సెప్టెంబర్ 21నాడు ఉదయం 5.30 గంటలకు పని నిమిత్తం మైసమ్మ గుట్టకు వెళ్లి మధ్యానం మూడున్నర గంటలకు భారత్ పెట్రోల్ బంక్ వద్ద వారి ఓనర్ వదిలేసి వెళ్లాడు.అతను ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని తమ్ముడు అయిన బొంత భేతి రాజు,తెలిసిన ప్రదేశాలలో వెతికిన ఎలాంటి ఆచూకీ దొరకకపోవడంతో,అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.అదృశ్యమైన వ్యక్తి ఇంటి నుంచి వెళ్ళినప్పుడు పచ్చ రంగు పాయింట్,క్రీమ్ రంగు షర్టు వేసుకొని ఉన్నాడు.అతను ఆచూకీ తెలిస్తే ఘట్కేసర్ పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.



# పరిపాలన అభివృద్ధిలో మహిళా సాధికారత పై అవగాహన సదస్సు

**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మంజిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 24:-**
లక్ష్మీపురం పంచాయతీ లో యువ నాయకుల శిక్షణ కార్యక్రమం డాన్ బోస్కో సేవా కేంద్ర స్వచ్ఛంద సంస్థ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం, గోవిందపురం నుంచి 30 మంది యువ నాయకులు, పాల్గొన్నారు. సౌజన్య రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. సౌజన్య మాట్లాడుతూ యువకులు నాయకులు గా సమాజంలో పరిపాలనలో భాగస్వామ్యం అవడం ద్వారా వారి యొక్క సాధికారతకు దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోస్కో సేవా కేంద్ర రీజనల్ కోఆర్డినేటర్ సోడా




బత్తిన. అంబేద్కర్ మాట్లాడుతూ గ్రామంలో మహిళ అన్ని విధాలుగా పురుషులతో సమానంగా పోటీపడే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా పురుషులతో సమానంగా మహిళలు కూడా వారి యొక్క రాజకీయ ఎదుగుదలకు దోహదపడాలని, అదేవిధంగా ఎన్నికైన మహిళ పరిపాలనలో కూడా ముందుకు వస్తూ సమాజాన్ని మార్పు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగ సమానత్వం లింగ సున్నితత్వం పై మహిళలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యుతసమాజంలో మహిళ యొక్క భాగస్వామ్యం కుటుంబం నుంచి సమాజంలో ఏ విధంగా వస్తుందో వివరించారు. అంతేకాకుండా పంచాయతీరాజ్ వ్యవస్థలు మహిళా రిజర్వేషన్ గురించి ఈ శిక్షణలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫెక్ట్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కరుణ మహిళలను ఉద్దేశించి వివిధ రకాల మహిళా పాటలు పాడుతూ విచ్చేసిన మహిళా నాయకులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమం లో కుమారి శిరీష తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాన్ బోస్కో సేవా కేంద్ర గ్రామస్తులు పాల్గొని ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు.

# ఒక్క సిసి కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానం.

- గ్రామాలలోని ప్రజలు భద్రత కోసం సీసీ కెమెరాలు బిగించుకోవాలి.



**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 23 సెప్టెంబర్**
తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలు తాము నివసించే వీధులలో, ఇంటి ఆవాస ప్రాంతంలో సీసీ కెమెరాలు బిగించుకుంటేనే మంచిదనే అభిప్రాయాలు పోలీసు వర్గాలు సూచిస్తున్నాయి. పండుగ సెవుల నేపథ్యంలో ఇంటి నుండి వేరే గ్రామాలకు, పట్టణాలకు వెళ్లిన సందర్భంలో పోలీసులకు సమాచారం అందజేయాలని పోలీస్ శాఖ ఉన్నత వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా మహిళలు తమ తమ ఆభరణాల పట్ల తగువిధంగా జాగ్రత్తగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బతుకమ్మ సంబరాల కాడికి వెళ్లే మహిళలు ఒంటరిగా వెళ్లకుండా తోడుగా ఒకరిని తీసుకు వెళ్లాలి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో మద్యానికి బానిసైన వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. సిసి కెమెరాలు ఉంటేనే 100 నేత్రాలతో వెయ్యి మంది పోలీసులతో సమానమని తెలియ జేయగా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో కొందరు మాత్రమే సీసీ కెమెరాలు బిగించుకునేందుకు సమాయత్తం అయ్యారు.

# కలకోట ఎస్సి నీటి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలి!

- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మంజిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 24:-**
కలకోట ఎస్సి నీటి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్దరించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు స్థానిక రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కలకోట గ్రామపంచాయతీలో హై స్కూల్ దగ్గరలో రాళ్లవాగు ఒడ్డున రైతులు కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ నీటి ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా ఉందని అన్నారు. పంటలకు నీరందక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద సుమారు 600 ఎకరాలు విస్తీర్ణం సాగులో ఉందని, సన్నా, చిన్నకారు రైతులు



కావడంవల్ల పంపుసెట్ల ద్వారా నీళ్లు పెట్టుకోవడానికి ఖర్చు ఎక్కువ అవుతుందని, ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వము భూగర్భ పైపులను ఏర్పాటు చేసి రైతులు అవసరాలకు అనుగుణంగా నీటిని మళ్లించుకోవడానికి నీటి కుందుల్ని ఏర్పాటు చేశారని, గుత్తేదారు నాసిరకం పైపులును తక్కువ లోతులో వేయడం ద్వారా భూగర్భంలో పైపులు పాడైపోయి నీరు ఎక్కడకక్కడకే పంట పొలాల మీదకు వస్తున్నడంతో కొన్ని పంటలు నీటి ఉలక బారిన పడి, దిగుబడి తగ్గిన సందర్భాలు అనేక ఉన్నాయన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి పైపులు పాడైపోవడం వల్ల నీటి సరఫరా జరుగక చేతికొచ్చిన పంట నోటికాడికి అందడం లేదని అన్నారు. గతంలో అనేక పర్యాయములు అధికారులకు వినతి పత్రములు ఇచ్చినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదని స్థానిక ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సముచిత స్థానాన్ని ఇచ్చి అన్ని రంగాల్లో ఆదుకుంటున్నట్లుగా స్థానిక రైతాంగ సమస్యను గుర్తించి లిఫ్ట్ ఇరిగేషన్ పైపులైను పునరుద్దించాలని, పాడైపోయిన మిషనరీ ను తనిఖీ చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాస్ రావు, మత్స్య శాఖ చైర్మన్ బలుగూరి అచ్చయ్య, సిపిఐ నాయకులు మాతంగి జనార్దన్ రావు బల్గోరి రాకేష్, స్థానిక రైతులు ఆనందరావు(బుజ్జి), తోటపల్లి దావీదు, కుడుపుగంటి గోపి, గద్దల శేషరావు, బెంజి, సుధాకర్ రావు పలువురు రైతులు కోరుతున్నారు.

# బొబ్బిలి సత్యనారాయణ ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదు పై 24 గంటలు గడవకముందే స్పందించిన అధికారులు

- రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించారు



**జన సముద్రం న్యూస్ : సెప్టెంబర్ 23 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**
పెద్దపల్లి జిల్లా కేంద్రానికి 3 కిలోమీటర్ల దూరంలో గల గ్రామం రాఘవపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి పాములు , ఉడుములు వస్తున్నాయని తద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మహిళా సిబ్బందికి , వచ్చే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని స.హ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ 22 సెప్టెంబర్ 2025 సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత శాఖ అధికారులకు రాస్తు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదు పై స్పందించిన జిల్లా పంచాయతీ శాఖ అధికారులు , పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులు బొబ్బిలి సత్యనారాయణ ఫిర్యాదు 24 గంటలు గడవకముందే రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజు ట్రాక్టర్ బ్లేడ్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు గుబురు చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల ప్రజలకు డాక్టర్, సిబ్బంది చాలా బాగా వైద్య సేవలు అందిస్తున్నారని వారి వైద్య సేవలు ఎలా ఉన్నాయంటే ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్ళాలి అనే ఆలోచన రావడం లేదని అటువంటి వైద్య సిబ్బందిని , డాక్టర్ సేవలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత వివిధ రకాల అనారోగ్య సమస్యలపై రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఉందని ఒక ప్రకటనలో తెలిపారు.

# సంపూర్ణ ఆరోగ్యం.. పరీక్షలతో సాధ్యం- కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్

**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**
మల్కాజిగిరి:- గౌతమ్ నగర్141 డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తారని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత పేర్కొన్నారు.మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'స్వాస్థ నారీ.. సశక్తి పరివార్ అభియాన్' పేరుతో ప్రత్యేక వైద్య శిబిరాన్ని మల్లికార్జున నగర్ లో గల ఏకలవ్య నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం మంగళవారం మహిళలకు రెండు రోజులకు పాటు ప్రత్యేక వైద్య శిబిరాన్ని



నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి కార్పొరేటర్ నూతన సునీత రాము యాదవ్ పాల్గొని మహిళల ఆరోగ్య పరిస్థితిలను డాక్టర్ రాధా తో కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు విటమిన్ బి12, మరియు విటమిన్ డి పరీక్షలతో పాటు మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, క్యాన్సర్ సంబంధిత పరీక్షలతో పాటు చెవి, ముక్కు, చర్మ, దంత, గొంతు, మానసిక రుగ్మతలు ఓరల్ సర్వే మరియు మూత్ర పోష సంబంధిత ఇన్ఫెక్షన్లు ఫెల్విక్, ఇన్ఫ మీటరీ, నెలసరి పరీక్షలు, సంతాన సమస్యలపై ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. బుధవారం రెండవ రోజు గైనిక్ పరీక్షలతో పాటు ఇతర ముఖ్య పరీక్షలు నిర్వహిస్తామని డాక్టర్ రాధా తెలిపారు. అనంతరం మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల తో పాటు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, నర్సులతో పాటు బీఆర్ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదులబాట శివలక్ష్మి కి ఆర్థిక సాయం అందజేసిన విశ్వకర్మ స్వర్ణకార సంఘం సభ్యులు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 24**
కుత్బుల్లాపూర్ పరిధిలో జై శ్రీ విశ్వకర్మ స్వర్ణకార సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 1188 కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట జై శ్రీ విశ్వకర్మ స్వర్ణకార సంఘం తరఫున షిరిడి హిల్స్ నివాసి కీర్తిశేషులు ఎదులబాద చంద్రమౌళి చారి 4/9/ 2025 అకాల మరణం చెందడం జరిగింది కావున మన సంఘం సభ్యులు అందరం ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది అక్షరాల 15,500 రూపాయలు విరాళం కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట జై శ్రీ విశ్వకర్మ స్వర్ణకార సంఘం తరఫున కీర్తిశేషులు ఎదులబాట చంద్రమౌళి చారి ధర్మపత్ని ఎదులబాట శివలక్ష్మి కి అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి పేర్లు అధ్యక్షులు ప్రభు చారి సోనార్ ఉపాధ్యక్షులు వలబోజు శివ చారి కోశాధికారి ఇబ్రహీం ఎండి జనరల్ సెక్రటరీ నల్లనాగుల కృష్ణ చారి జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ చారి ప్రధాన సలహాదారులు విజయ్ కుమార్ ఉప సలహాదారులు గొల్లపల్లి సత్తిబాబు బ్రహ్మం చారి రాధాకృష్ణ చారి కిల్లాడ నాగమణి అనిల్ చారి అల్వాజ్ బ్రహ్మం చారి గుట్ట ఆది పాలిష్ సురేష్ చారి లాకోజు శివ సాయి సాయి కుమార్ చారి రమేష్ చారి చందు కర్ణాటక శశికాంత్ గోపాల్ చారి.



# అప్పు చేసైన పాఠశాలకు వెళ్లి ప్రయోజకులు కండి.

- "డప్పు" కు దూరంగా ఉండి
- అక్షరాలతో జ్ఞానం పొందండి.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 23 సెప్టెంబర్**
దేశవ్యాప్తంగా యువత అజ్ఞానం వైపు నుండి జ్ఞానం సంపాదించే మార్గం వైపు నడుచుకోవాలి. అప్పు చేసైన పాఠశాలల్లో ప్రవేశం పొంది విద్య హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు, వృద్ధులు, సామాజిక విశ్లేషకులు నేటి యువతకు సూచిస్తున్నారు. నేర్చుకున్న అక్షరాలే ఈనాడు జ్ఞాన సమపార్జనకు దోహదం చేస్తాయని మేధావి విశ్లేషకులు అభిప్రాయపడుతున్నాయి. డప్పు అనేది ప్రాచీన కాలం నాటి అంశం. ఆ డప్పు వాయిద్యానికి దూరంగా ఉండి పాఠశాల వైపు దృష్టి కేంద్రీకరించి భవిష్యత్తును నిర్మించుకోవాలి.



పూలే దంపతులు, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చిన హక్కులు, బాధ్యత లు నేటి షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ యువత విద్య ను ఆర్జించడానికి కల్పించిన చట్టాలను అధ్యయనం చేసుకోవడానికి ప్రయత్నించాలి. చచ్చిన శవం కాడ డప్పు వాయిద్యం చేతబట్టి అడుక్కునే స్థితిని మానుకోవాలి. భారతదేశం మొత్తం గ్రామాలతో నిండి ఉంది. గ్రామాలలోని వృద్ధులు,యువత, నిరక్షరాస్యులు డప్పు వాటాలు ఇంకా



కొనసాగిస్తూ ఉండడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇటీవలనే ఓ సువ్వర్ (పంది) మద్యానికి బానిసై, పాఠశాల కు దూరమై గిన్నిస్ రికార్డు, డప్పు వాయిద్యం అంటూ... ప్రజలను లొంగదీసుకుని శవాల కాడ దండాలు పెడుతూ ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ ఉండే వ్యక్తి. హుజురాబాద్ నియోజకవర్గంలో సంచరిస్తూ ఉంటాడు. అతడు ఒక మూరు?నితో సమానం. అతడిపట్ల అప్రమత్తంగా ఉండాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

# ఘనంగా ఎన్ యస్ యస్, దినోత్సవం వేడుకలు..

- విద్యార్థినులు సమాజసేవలో భాగం కావాలన్నారు..
- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. తిరుమల నారాయణమ్మ




పద్మావతి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎన్ యస్ యస్, దినోత్సవం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థినులు సమాజసేవలో భాగం కావాలన్నారు. ఒక ఊరిని దత్తత తీసుకుని ,ఆ ఊరిలోని పరిసరాల పరిశుభ్రత, అక్షరాస్యత, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని అన్నారు. దానివల్ల గ్రామాభివృద్ధి జరుగుతుంది అన్నారు .గాంధీజీ స్ఫూర్తితో ఏర్పరిచిన ఈ కార్యక్రమము యువ సామాజిక సైనికులను తయారుచేస్తుంది అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ వేమూరి జయరాం ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణకు విద్యార్థినులు సంకల్పించాలన్నారు. కాలం విలువ తెలుసుకొని చదువుతో పాటు సమాజసేవలో భాగస్వామ్యులు కావాలన్నారు. వసుదైక కుటుంబం సాధించాలని పిలుపునిచ్చారు. ఎన్ యస్ యస్, 1,అధికారిణి డాక్టర్. కృష్ణవేణిమాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సమాజసేవ పై ఆసక్తి కలగటానికి ఎన్ యస్ యస్, కార్యక్రమాలు కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం విద్యార్థినులు కృషి చేయాలన్నారు ఎన్ యస్ యస్,2 అధికారిణి డాక్టర్, దివ్యవాణి మాట్లాడుతూ సమాజ సేవ చేయడం వలన విద్యార్థినులలో శాంతి భావం నెలకొంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.కస్తూరి, డాక్టర్.శోభ, డాక్టర్. అన్నమ్మ మరియు ఎన్ యస్,యస్, విద్యార్థిని వాలంటీర్లు పాల్గొన్నారు.

# కల్వకుర్తి వికాస్ టెక్నో స్కూల్ డైరెక్టర్ వీరం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**
కల్వకుర్తి మండలంలో ఉన్న గ్రామాలకు మరియు కల్వకుర్తి పట్టణ అంగన్వాడి కేంద్రాలకు వచ్చిన పిల్లలకు ప్యూరిఫైడ్ వాటర్ అందించడమే లక్ష్యంగా ప్రతి అంగన్వాడి కేంద్రానికి ఫిల్టర్ వాటర్ మిషన్ ఇవ్వడం జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి వికాస్ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ రాఘవాచారిగారు, వికాస్ టెక్నో స్కూల్ బస్సు డ్రైవర్ విష్ణుగారు ,అదే విధంగా 7%ష్ట్ర% వార్డు %దీ=ూ% నాయకులు నేరటి మల్లేష్ , అంగనివాడి టీచర్. సుజనమ్మ గారు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# కబ్జా సర్కారి చింత తోపు భూమిని పరి రక్షించిన రెవిన్యూ అధికారులు

- అక్రమ కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ, పోలీస్ అధికారులు.
- కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం.
- ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.
- తెనగల్లులో ఉద్రిక్తత వాతావరణం నెలాకొంది.
- అధికారులకు, కబ్జాదారులకు కాసేపు మాటల వాగ్వివాదం చోటు.
- తాసిల్దార్ మండపాటు.
- ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించం.
- ప్రభుత్వ స్థలాలలో బోర్డు సూచిక ఏర్పాట్లు.



**కుందుర్పి, సెప్టెంబర్ 23 జనసముద్రం న్యూస్:**
రూ.లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాజేయడానికి ప్రయత్నించిన కొందరి కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని తాసిల్దార్ దాసరి, ఓబులేసు వెంటనే స్పందించి పరి రక్షించినారు.
కుందుర్పి మండలంలోని కరిగానిపల్లి రెవిన్యూ పరిధిలోని, తెనగల్లు గ్రామం సర్వే నెంబర్ 157లో ఉన్న సర్కారి వారి చింత తోపు ,భూమిలో రాత్రికి రాత్రేఅక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు సమాచారం వచ్చిందన్నారు.
తద్వార జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద్ ఆదేశాలమేరకు కుందుర్పి మండలం తహసీల్దార్ దాసరి, ఓబులేషు ఎట్టకేలకు సంఘటన స్థలానికి కదిలినారు. తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది వీఆర్వో నరసింహమూర్తి, రాజశేఖర్, అజిత్ కుమార్,విలేజ్ సర్వేర్లు,పోలీసులసహకారంతో అక్రమ నిర్మాణాలను, జేసీబీ సహాయంతో కూల్చివేశారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. కబ్జా దారులకు అధికారులకు మధ్య కాసేపు మాటలు వాగ్వివాదం జరిగింది.ఈ నేపథ్యంలో
అధికారులను బెదిరించడానికి ఫైల్ మాన్లను తీసుక రావడంతో కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది.
అయితే ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి రెవెన్యూ అధికారులు ప్రయత్నం చేస్తుంటే ప్రైవేట్ వ్యక్తులు బెదిరించడం, అధికారులపై దాడులు చేయడానికి పూను కోవడం పట్ల తాసిల్దార్ మండిపడ్డారు.
భూములకు ధరలు పెరగడంతో అక్రమ దారుల చూపు ప్రభుత్వ భూముల వైపు మల్లిందన్నారు. తప్పుడు సర్వే నెంబర్లు వేసి ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి కుట్రలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సర్వే నెంబర్ 157 లో ఉన్న భూమిని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించడానికి కెటాయించడం జరిగిందన్నారు. నాలుగు ఎకరాల భూమిని ఎస్టీపీ ఏర్పాటు చేయడానికి కెటాయించామన్నారు.
కొంత మంది కబ్జా దారులు, పోలీసుల ముందే దాడులు చేయడానికి ప్రయత్నం చేశారని ఆయన అవేదన చెందారు. ఫలితంగా
ప్రభుత్వ భూమి ఉంటే కబ్జాలు చేస్తున్నారని ఆయన అన్నారు. కబ్జా దారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కబ్జాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తున్నామన్నారు.
తహసీల్దార్ ఓబళేష మాట్లాడుతూ. ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.
పోలీసులు సహకరించడంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందన్నారు. అక్రమణ దారులు ఎంతటి వారైనా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండల పరిధిలో 13 గ్రామ పంచాయతీ లో ఉన్న ప్రభుత్వ భూములకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, , పంచాయతీ కార్యదర్శి,, అశోక్ చౌదరి, విలేజ్ సర్వేయర్లు, నరేష్, ఇష్మాలిల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# టి.జి.ఎస్.ఆర్.టి.సి సేవలను సద్వినియోగపరచుకోవాలి రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ. శ్రీధర్




**జనసముద్రం న్యూస్,23 సెప్టెంబర్ సికింద్రాబాద్**
సికింద్రాబాద్ నుండి కొల్లూర్ డబల్ బెడ్ రూమ్ నూతన సర్వీసు ప్రారంభం 10H/220 సికింద్రాబాద్ మీదుగా ప్యాట్నీ. పారడైజ్.పోలీస్ లైన్.బేగంపేట్. శ్యామ్
లాల్.లాల్ బంగ్లా.అమీర్ పేట్.ఇసుఫ్ గూడా బస్తీ. ఇసుగూడ చెక్ పోస్ట్. కృష్ణానగర్. వెంకటగిరి.జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్. ఉషా కిరణ్.పెద్దమ్మ గుడి. మాదాపూర్ పోలీస్ స్టేషన్. మాదాపూర్ పెట్రోల్ బంక్. హైటెక్ సిటీ. జయభేరి.కొత్తగూడ ఎక్స్ రోడ్.గచ్చిబౌలి ఎక్స్ రోడ్. జి.పి.ఆర్. కోటర్స్. ఎన్. ఫోర్సెస్ విప్రో క్యూ సిటీ.గౌలిదొడ్డి. గోపన్నపల్లి ఎక్స్ రోడ్. తిరుమలాపూర్.ఉస్మాన్ నగర్ కొల్లూరు డబల్ బెడ్ రూమ్ వరకు కొత్తగా 8 సర్వీసులు 16 ట్రిప్పులు 10H/220 సికింద్రాబాద్ టు కొల్లూరు డబల్ బెడ్ రూమ్ వరకు వేయడం జరిగినది దీన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ శ్రీధర్ గారు కోరడం జరిగినది ఏవైనా సందేహాలు ఉంటే సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959226147

# 5 లక్షల ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**జనసముద్రం న్యూస్ ,సెప్టెంబర్ 23**
**రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్**
రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని ముస్తాబాద్ మండలం అవునూరు గ్రామానికి చెందిన కాసారాపు రాజేష్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్యసిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలను ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# గొలుగొండ జమీందార్ని 1891 ముందే బ్రిటీష్ వారు పదవీత్సుడ్ని చేసారు:ఆదివాసీపార్టీ,ఆదివాసీ జెఏసి



**జనసముద్రం న్యూస్,అల్లూరి జిల్లాతేదిసెప్టెంబర్ 23**
గొలుగొండ జమీందార్ని 1891 ముందే బ్రిటీష్ వాళ్ళు పదివీత్సుడ్ని చేసి గొలుగొండ సంస్థానాన్ని కలిపేసుకొన్నారని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు అన్నారు.వివరాల్లోకి వెళితే రాష్ట్రంలో జిల్లాలు, మండలాల పునర్విభజన జరపడానికి సన్నాహాలు, వ్యూహాలు, ప్రయత్నములు జరుపుతున్న తరుణంలో, భాగంగా కొయ్యూరు మండలంలోని కొన్ని గ్రామాలను అనకాపల్లి జిల్లాలో కలపాలని కొందరు చేస్తున్న, ప్రకటనలపై ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం నుండి ఇంచు భూమి మార్చడానికి వీల్లేదు అని ప్రకటన చేయడంతో కొందరు వాట్సాప్ లలో చర్చలు చేసారు,దానిలో ఒకతను బ్రిటిష్ ఇండియా చివరి నాటికి 729 పెద్ద సంస్థానాలు,2000చిన్నసంస్థానాలుఉన్నాయని,ఈనామ్, జిరాయితీ,ఫిరఖాలు భూభాగాలున్నాయని అన్నారు,1947 ఆగస్టు 15 న బ్రిటిష్ వారు దేశాన్ని వదిలి వెళ్ళె సమయానికి వారన్నట్లు ఇవన్నీ ఉన్నాయి,కానీ గొలుగొండ సంస్థానం మాత్రం 1891ముందేబ్రిటిష్ప్రభుత్వంకలిపేసుకొందని, గొలుగొండ జమీందారు శాంతిభూపతి చనిపోగా ఆయన కుమారుడు చిన్న భూపతి జమీందారు అవ్వగానే బ్రిటీష్ వారు అయనకు పెన్షన్ ఇస్తామని చెప్పి గొలుగొండ సంస్థానాన్ని బ్రిటిష్ ఇండియాలో కలిపేసుకొని పెన్షన్ ఇవ్వకపోవడంతో చిన్న భూపతి అప్పటి గూడెం ముఠదారు మొట్టడం సోబిలన్ దొర(మొట్టడం వీరయ్యదొర తండ్రి)తో కలిసి 1891లో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడంతో సాబిలన్ దొరను ముఠదారుగా బ్రిటిష్ ప్రభుత్వం సస్పెండ్ చేసి ఆయన కుమారుడు మైనర్ అయినా వీరయ్యదొర ను మేజర్ అయినంత వరకు గూడెం ముఠాకు తాత్కాలిక ముఠదారుగా పెట్టి బ్రిటీష్వారే పాలన చేసారు.గొలుగొండ సంస్థానానికి చిట్టచివరి జమీందారు చిన్న భూపతి.అర్ధ శతాబ్దం పైబడిన తర్వాత (56 సం.) భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నర ఏళ్ళ తర్వాత 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది.భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ఉన్నమన్న విషయాన్ని సదరు చర్చలు జరిపిన వారు తెలుసుకోవాలని,చరిత్రమాకుకూడాతెలుసునని, ఈనామ్,జిరాయితీ,ఫిరాఖాలు ఎలా వచ్చాయో చెప్పమంటే చెబుతామని,మాకు కూడా చరిత్ర తెలుసునని అన్నారు.కార్యక్రమంలో జెఏసి జిల్లా కోకన్వీనర్ పాడి లోవరాజు,జెఏసి ఇంటలెక్చువల్ సభ్యుడు నర్సి పాపారావు పాల్గొన్నారు.

# ప్రజలకి మరింత చేరువగా మెసేజ్ యువర్ ఎస్పీ..



**జనసముద్రం న్యూస్ ,సెప్టెంబర్ 23,రాజన్న సిరిసిల్ల జిల్లా:://**
నేరుగా ఫిర్యాదు చేయలేనివారు దూరప్రాంతాల్లో ఉన్న వారు పిర్యాదు చేయడానికి అందుబాటులోకి తీసుకవచ్చిన మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సప్ నెంబర్ 6303922572, మరియు డయల్ 100 సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే తెలిపారు.
లివాట్సప్ మెసేజ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రత్యక్షంగా పర్యవేక్షించనున్న జిల్లా ఎస్పీ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకంగా సేవలు అందించాలనే లక్ష్యంతో అందుబాటులోకి తీసుకవచ్చిన మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సాప్ నంబర్ 6303922572 మరియు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ని ప్రజలు సద్వినియోగం చేసుకోని ఫిర్యాదులు చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.
ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు.
మెసేజ్ యువర్ ఎస్పీ,డయల్ 100 ద్వారా జిల్లా పరిధిలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా,ఎలాంటి సమచారాన్ని అయిన క్షణాల్లో పోలీసు అధికారులకు చేరవేయవచ్చని అన్నారు. ప్రధానంగా ఫిర్యాదులు, నేరాలు, ఉమెన్ హారస్మెంట్స్, ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సంఘటనలు.

# శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా దసరా ఉత్సవములు





**దొనకొండ జనసముద్రం , సెప్టెంబర్ 23 :**
మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు వేద గాయత్రీ గా శ్రీ ఈశ్వరి దేవి దర్శనం ఇచ్చారు ఉదయం 7 గంటల నుండి గణపతి పూజ శ్రీ చక్ర అర్చన అభిషేకం చేసి శ్రీ గాయత్రీ దేవిగా అలంకరణ చేసి శ్రీ గాయత్రి అష్టోత్తర శతనామావళి సామూహిక కుంకుమార్చనలు శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్లకు ప్రత్యేకంగా అలంకరించి పొంగలి పులిహోర దద్దోజనం విశేష నైవేద్యాలు సమర్పించి మహా మంగళ హారతులు ఇచ్చారు మూడవరోజు శ్రీ లలితా దేవిగా ఈశ్వరాంబ దర్శనమిస్తుందని భక్తులందరూ కూడా అమ్మవారిని దర్శించి తరించాలని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు
వచ్చిన భక్తులకు అర్చకులు మని బాబు శర్మ తీర్థ ప్రసాదాలు అందజేయగా ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులుమాడిశెట్టివెంకటేశ్వర్లుదుర్గాభవాని దంపతులు వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు

# చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల

**జనసముద్రం న్యూస్, చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 23**
శనివారం ఉదయం 9 గంటలు చింతలపూడి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో జరగబోవు స్వస్త్ నారీ సశక్తి పరివార అభియాన్ అనే మెగా వైద్య శిబిరం ను విజయవంతం చేయడానికి తగిన ఏర్పాట్లు గూర్చి హెచ్డీస్ మీటింగ్ హాల్లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోండ్రు దేవా, గుమ్మిశెట్టి భారతి ఆధ్వర్యంలో డాక్టర్ నారాయణరావు, డాక్టర్ జబీఉల్లా అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి.... స్త్రీలకు సంబంధించిన మధుమేహం, బిపి, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ క్యాన్సర్ అలాగే 10 నుంచి 19 సంవత్సరాల ఆడపిల్లలకు సంబంధించిన వైద్య పరీక్షలు, స్క్రీనింగులు రక్త పరీక్షలు అలాగే వృద్ధులు, మానసిక వికలాంగులకు వైద్య పరీక్షలు అన్ని రకాల వైద్య నిపుణులచే పరీక్షలు మరియు బ్లడ్ డొనేషన్ క్యాంప్ జరిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు .
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్వచ్ఛంద సంస్థలు అన్ని వ్యాపార సంస్థలు సహకారం అందించి క్యాంపును విజయవంతం చేయవలసిందిగా కోరారు
ఈ కార్యక్రమంలో డాక్టర్ రసూల్, డాక్టర్ సుమని,



డాక్టర్ హర్షిత, డాక్టర్ మహర్షి, డాక్టర్ కాశి, నర్సింగ్ సూపర్డెంట్ కృష్ణవేణి, అన్ని విభాగాల సిబ్బంది.

# పెద్దమటపల్లి పంచాయతీ నిధులు గోల్ మాల్



**జనసముద్రం న్యూస్,తేది సెప్టెంబర్ 23**
అల్లూరి జిల్లాలో గల “విఆర్ పురం మండలం ఎంపీడీవో గారికి వినతిపత్రం” విఆర్ పురం మండలం పెద్దమటపల్లి పంచాయతీ లో గత 4.5 ఏళ్ళుగా పంచాయతీ నిధులు సక్రమంగా ఖర్చు చేయకుండా నిధులు ఇస్తాను సారంగా నిబంధనలు పట్టించుకోకుండా పాలకవర్గం అనుమతి తీసుకోకుండా నిధులు డ్రా చేసి తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారని దీనిపై పంచాయతీరాజ్ శాఖ, ఉన్నత అధికారులు, విచారణ జరిపి సర్పంచ్ వెట్టి లక్ష్మి అవినీతిని వెలుగును తీయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఉయిక రత్తయ్య (మండల ప్రధాన కార్యదర్శి)సొంది నాగేశ్వరావు (గిరిజన మోర్చా డివిజన్ నాయకులు)ఉయిక శంకరయ్య, మొట్టుమ్ సుబ్బారావులు డిమాండ్
స్వచ్ఛభారత్ నిధులు సక్రమంగా ఖర్చు చేయకుండా అన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా నిధులు కూడా స్వాహా చేశారు. గుర్రంపేట నుంచి నూతుగూడెం వరకు 14వ ఆర్థిక సంఘం నిధులని రోడ్డు పోయకుండానే పోసినట్లు నిధులు డ్రా చేశారని బిజెపి నాయకులు తెలిపారు. 25సంవత్సరాలనుండి
అధికారంలో ఉన్న సిపిఎం సర్పంచులు పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో సమన్వయ పాలనలో నిధులు ఖర్చు పెట్టకుండా సొంత నిర్ణయాలతో చేశారని బిజెపి నాయకులు తెలిపారు.
పంచాయతీ లో పనిచేసిన నలుగురు పారిశుద్ధ కార్మికులు బీరబోయిన రాజు,మీడియం సత్తిబాబు, గడ్డం వీరబాబు, ముట్ట నాగేష్ నెలకు వెయ్యి రూపాయలు ఇచ్చి వారి జీవితలో పొట్ట కొట్టారని వారి పేర్లను నిధులు డ్రా చేసి సర్పంచి (వెట్టి లక్ష్మి) ఖాళీచేశారని దీనిపైపంచాయతీ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్,ఐ. టీ. డి ఏ పి ఓ కు ఫిర్యాదు చేస్తామని ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

# మాజీ సర్పంచ్ రాజన్నపేట సతీమణి ణి పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 23**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లాడిపేట**
తాజా మాజీ సర్పంచ్ సతీమణి మౌనిక కి లివర్ సర్జరీ అయిందని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వారి యొక్క స్వగృహంలో పరామర్శించారు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్మారెడ్డి ,వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి ,డైరెక్టర్ మేండే శ్రీనివాస్ యాదవ్ ,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు , తిమ్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ రవి , రాజన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగమే స్మార్ట్ రేషన్ కార్డులు: మండ్ల రామాంజనేయులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన టెక్నాలజీతో అభివృద్ధి చెందుతుందని అందులో భాగమే స్మార్ట్ రేషన్ కార్డు లు కూడా తీసుకురావడం జరిగిందని లక్కిరెడ్డిపల్లి మండల డీలర్ల సంఘ అధ్యక్షుడు, రాష్ట్ర ముదిరాజ్ సాధికార కమిటీ సభ్యులు మండల రామాంజనేయులు పేర్కొన్నారు.
లక్కిరెడ్డిపల్లి మండలంలోని కుర్నూతల గొల్లపల్లిలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను కొత్త ఈ పాస్ మిషన్ల పంపిణీ చేయడం జరిగింది.
ఈసందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ...
ప్రతి లబ్ధిదారుడు నెల రోజుల్లో ఎప్పుడైనా వారి వీలు సమయంలో రేషన్ డిపోల ద్వారా పొందవచ్చు అన్నారు. 60 సంవత్సరాలు పైబడిన, మరియు వికలాంగులకు, బెడ్ రెస్ట్ తీసుకుంటున్నవారికి, రేషన్ డీలరే ఇంటి వద్దకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందనారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు గంగాల శ్రీనివాసులు, మనపాటి నాగరాజు, గంగాల చంద్ర, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



# గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.24.**
గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల రెండో రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.
ఉత్సవాల మూడో రోజు బుధవారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థానం ఈఓ కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పట్టపు చిన్నా తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసిన గంధం మల్లయ్య



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మాచర్ల , సెప్టెంబర్ 23:**
స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు నాయుడు కి అపూర్వ స్వాగతం పలికారు.

# పట్లవీడు లో జరిగిన స్వస్థ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 23**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా స్వస్థనారి - స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 17.9.2025 నుండి 02.10. 2025 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 23.09.2025 న అనగా మంగళవారం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామ పంచాయతీ పరిధిలోని పట్లవీడు గ్రామం నందు గల ఎంపీపీ స్కూల్ నందు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ మహిళలకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. మరీ ముఖ్యంగా మహిళలకు వచ్చే క్యాన్సర్ వ్యాధికి గురి కాకుండా తీసుకోవలసిన చర్యలపై వారికి అవగాహన కల్పించారు. మరియు ప్రస్తుతం ఉన్న సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్ , డెంగ్యూ వంటి విష జ్వరాలు రాకుండా పరిసరాల పరిశుద్ధతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులు బత్తుల ఏడుకొండలు, బీరవల్లి అక్కిరెడ్డి, బోయిన చిన్న లింగయ్య, రాయంకుల కృష్ణ పాల్గొనగా, పిహెచ్ఎన్ ఏ.మంగమ్మ, ఎంపిహెచ్ఈఓ సుధాకర్, కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్స్ పి.జయ, సిహెచ్. వెంకటేశ్వర్లు, పి.శిరీష ,ఈ. ప్రసన్న, ఎం.శారద, ఏఎన్ఎం ఎల్.కోటేశ్వరమ్మ, సిద్దేశ్వరి, అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్త అంజలి మరియు మందాది ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ క్యాంపు నందు పట్లవీడు గ్రామపంచాయతీ పరిధిలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సుమారుగా 150 వరకు వైద్య సేవలు పొందినారు. వారిలో ఎక్కువగా బీపి ,షుగరు టెస్టులు చేపించుకోవడం జరిగింది.

# నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.23**
నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల రెండో రోజు శ్రీ మంగళ గౌరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు... పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ముక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల మూడో రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు హరిబాబు, ఈవో గంగు శిరీష తెలియజేశారు. ఉత్సవ వేడుకలను దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు డి మహాలక్ష్మి, కే ప్రభు, ఎం రాముడు, బి శ్రీదేవి, ఏ విజయ కుమారి, బి జయలక్ష్మి పర్యవేక్షించారు.

# అల్లూరి జిల్లాలో ఓఫిర్ మినిస్ట్రీ స్నేహశీల చారిటబుల్ సేవా ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు యేసుదాస్,( లకోృజు)ట్రస్ట్ ప్రెసిడెంట్ఆంధ్రప్రదేశ



**జనసముద్రం న్యూస్,తేది సెప్టెంబర్ 23**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం అతి మారుమూల వెనకబడిన గిరిజన గ్రామల్లో ఓపెర్ మినిస్ట్రీ స్నేహశీలి, చారిటబుల్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు లో కొయ్యూరు మండలం నుండి
డి. గాబ్రీ యేలు థా మస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పాస్టర్ ఫెలోషిప్ మండల అధ్యక్షులు జోసెఫ్, ముక్కుడుపల్లి పాస్టర్ ప్రసాద్, పాస్టర్ సతీష్ హాజరుఅయ్యారు. కార్యక్రమము స్థానిక కన్వీనర్ పాస్టర్ దేవిడ్‌రాజు లూసాం సహకారంతోమెడికల్
క్యాంప్నిర్వహించడం జరిగింది నిర్వాహకులు ఏసుదాసు కాకినాడ, నిపుణులైన వైద్యులచే ఉచితంగా కంటి, దంత జనరల్ వైద్య పరీక్షలుచేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మానవత్వం తోఅందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్యం అందించారు,వైద్యం పొందిన గ్రామాలప్రజలు లూసం, సాకులపాలెం,
సూదులపాడు, నూకకరాయితోట, బాలరేవుల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్టోబర్ 1 నుంచి ఒంటిమిట్టలో నిత్య అన్నదానం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 23:**
అక్టోబర్1వ తేదీ నుంచి ఒంటిమిట్టకోదండరామాలయం వద్ద నిత్య అన్నదానం నిర్వహించడానికి టిటిడి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అన్నదానం కోసం రామాలయం సమీపంలో హాస్టల్ వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని జెసిబి లతో మొక్కలు తొలగించి చదును చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్1 నుంచి నిత్య అన్నదానం ఏర్పాటు చేయడానికి పనులు చేస్తున్నట్లు టిటిడిఅధికారులు తెలిపారు.

# అప్కాస్ ప్రతినిధికి వినతి పత్రం అందించిన జీవీఎంసీ యూనియన్ నాయకులు



**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,సెప్టెంబర్23**
జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జివిఎంసి లొ పనిచేస్తున్న శానిటరీ వర్కర్ల మిస్సింగ్ జీతాలు సమస్యపై ఆప్కాస్ ఎం.డి గార్కి వినతి పత్రం సమర్పించారు. జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టీ. నూకరాజు, గొలగాని అప్పారావు, నక్క నాగరాజు, శ్రావణ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ 2022 సం,. ఫిబ్రవరి నుండి 2025 జూలై వరకు 50 మంది కార్మికులకు జీతాలు మిస్ అయ్యాయి. కార్మికులు ఆవేదన సప్లమెంటరీ బిల్లు ఎప్పుడు పెట్టి మా ఎకౌంట్లో జీతం వేస్తారు అని పదే పదే అడుగుతుంటే సమాధానం చెప్పే నాధుడు కరువై ఈరోజు విజయవాడ వచ్చామన్నారు. ప్రతినెల ఈ ప్రాబ్లం ఇలా అయితే పరిష్కారం ఎలా అని ఆప్కాస్ వారిని ప్రశ్నించారు. ఆ విషయము మీ జి వి ఎం సి అధికారులే తెలియజేయాలని సమాధానం తెలియజేశారు. సి ఐ టి యు యూనియన్గా తక్షణము దీనిపై జి వి ఎం సి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం దిశగా పోరాటం చేస్తామన్నరు

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.. సిఐటియు మండల కార్యదర్శి బైరం దయానంద్.




**దామరచర్ల మండలం.**
**సెప్టెంబర్ 23.(జనసముద్రం న్యూస్):**
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారిని ఆదుకోవాలని సిఐటియు మండలకార్యదర్శిబైరందయానంద్ అన్నారు,మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులపై చిన్న చూపు చూస్తుందని నెలల తరబడి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం సరైన పద్ధతి కాదని మధ్యాహ్నం భోజనం కార్మికులు బడి పిల్లలకు అప్పులు చేసి వంటలు వండి పెడుతున్నారని అధికారులు మాత్రం నెలలో నాలుగు సార్లే గుడ్లు పెట్టాలని వేధింపులు చేయడం సరికాదని అన్నారు,అదే విధంగా మెనూ పెంచి ప్రతి నెల కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు,అలాగే ఈనెల 25వ తారీఖున నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై జరిగే మహాసభకుకార్మికులందరూ హాజరై ఇట్టి మహాసభను విజయవంతం చేసి రాబోయే రోజులలో అన్ని విధాలుగాపోరాటాలకుసిద్ధంకావాలనిపిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు ఎస్.కెసుభాని,కార్మికులుఎస్కేరుకుం,కమలమ్మ, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏటపాక లో స్వస్థనారి సశక్త పరివార్ అభియాన్ క్యాంప్



**జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 22**
ఎటపాకఅల్లూరిజిల్లాఏటాపాకలో డాక్టర్ దుర్గాప్రసాద్ అధ్యక్షతనలో స్వస్తి నారి సశక్త పరివార అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా యాటపాకలో వైద్య శిబిరం నిర్వహించి మహిళలు గర్భిణీలో బాలింతలు కు వైద్య పరీక్షలు చేశారు ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించడం ఈ సందర్భంగా వైద్యాధికారులు ఆరోగ్యం పై పలు సూచనలు ఇచ్చారు మహిళలకు ప్రాబ్లం వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు ఆరోగ్యవంతమైన మహిళలతో ఆ కుటుంబం బలమైనదిగా ఎదుగుతుంది అన్నారు గర్భిణీలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు గర్భిణులు తప్పనిసరిగా ఆసుపత్రిలో ప్రసాదు చేయించుకోవాలని దీంతో తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారన్నారు గర్భిణీలో గర్భిణులకు వ్యాక్సినేషన్ వేయించుకోవాలని సూచించారు క్యాన్సర్వంటివ్యాధులపైఅప్రమత్తంగా ఉండాలన్నారు మూడు వారాలకు దగ్గు ఉంటే తప్పకుండా క్షయపరీక్ష చేయించుకోవాలనీ సూచనలు ఇవ్వడం జరిగింది. క్యాన్సర్ లాంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాప్రసాద్ గారు స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్లు, బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్, జడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, టీడీపీ యువ నాయకులు పాటి సంపత్, టీడీపీ నాయకులు నవీన్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకన్న, మరియు హెచ్. వి సత్యవాణి, ఎం.ఎల్.హెచ్ పి లు, ఏ ఎన్ ఎమ్ లు హెల్త్ అసిటెంట్ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సిహెచ్ సి కి స్థలాన్ని పరిశీలిస్తున్న లంకా సత్యనారాయణ.



**జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 23**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమలలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కృషితో మంగళవారం నాడు పీహెచ్ సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెరుగైన, అధిక నాణ్యత గల ఆరోగ్య సంరక్షణ సేవలు అందించే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అభివృద్ధి చేయడం. ఇది సాధారణంగా ఎక్కువ సౌకర్యాలు, మెరుగైన వైద్య నిపుణులు మరియు 24/7 అందుబాటులో ఉండే వైద్య సేవలను అందిస్తుంది, తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజల వైవిధ్యమైన వైద్య అవసరాలను తీర్చగల 30 పడగల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటుకు భవన నిర్మాణానికి స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి స్థలం పరిశీలిస్తున్న రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంక సత్యనారాయణ . ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా ఆధునికంగా చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి కి , వైద్య శాఖ మంత్రి లకు,స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు కి మండల ప్రజలందరూ తరపునహృదయపూర్వకధన్యవాదాలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, ఏఎంసి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు,జడ్పిటిసిశామ్యూల్,మాజీ ఎంపీపీ యేపూరి దాలయ్య , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, రెవెన్యూ అధికారులు, పీహెచ్సీ డాక్టర్,వీఆర్వో,కూటమినాయకులుతదితరులున్నారు.

# మన డబ్బులు మన లెక్కలు.




**జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 23**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమలలో మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, సెర్ప్ డిపార్ట్మెంట్ వెలుగు వారి ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల అభివృద్ధి,వారికి సంబంధించిన,జమఖర్చులువివరాలు ఎప్పటికప్పుడు, ప్రతిడ్వాక్రా సభ్యురాలికి తెలిసే విధంగా, నూతనంగా ఏర్పాటుచేసిన"మనడబ్బులుమన లెక్కలు"కార్యక్రమం స్థానిక మండల పరిషత్ దగ్గర నుండి గుడి సెంటర్ వరకు డ్వాక్రా మహిళలు, మండల వెలుగు డిపార్ట్మెంట్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంక సత్యనారాయణ,సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, ఏఎంసి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు, ఎమ్మార్వో సుబ్బారావు, మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి యేపూరి దాలయ్య, జడ్పిటిసి శామ్యూల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, వెలుగు సీసీలు, సిఏలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# దొనకొండలో పరిశ్రమలు ఎప్పుడు నిర్మిస్తారు పారిశ్రామిక కారిడార్ ఎక్కడ






**దొనకొండ సెప్టెంబర్ 23 జన సముద్రం :**
మండల కేంద్రంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తామన్న మాట నీటి మూటగానే మిగిలిందని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు అన్నారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్ ప్రాంతంలో ఆ సంఘాల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా రైతు, సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శిలు పమిడి వెంకటరావు, కంకణాల ఆంజనేయులు పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంలో దొనకొండ రాజధానిగా ఏర్పడుతుందని, తద్వారా వెనకబడిన ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి లభిస్తుందని, అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశించారని తెలిపారు. 2014 లో నాటి ప్రభుత్వం దొనకొండ లో రాజధాని అనే విషయాన్ని విస్మరించిందని అన్నారు. 2015 లో మండలంలోని 21 గ్రామాల పరిధిలో 25,062.84 ఎకరాలు సేకరించి దొనకొండ మెగా ఇండస్ట్రియల్ హబ్ డి ఎం ఐ హెచ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించి ప్రజలకు ఆశలు కల్పించిందని అన్నారు. 2018 లో 4 గ్రామాలకు చెందిన 2395.98 ఎకరాలు సేకరించి ఏపీఐఐసీ కి అప్పగించిందని తెలిపారు. అందులో 941.92 ఎకరాలలో రోడ్డు సైడ్ కాలువలు విద్యుత్తు నిర్మాణం చేసి ప్లాట్లు డివైడ్ చేశారని తెలిపారు. ఇప్పటికీ ఏడు సంవత్సరాలు గడిచినా, మొత్తం పారిశ్రామిక కారిడారు అనుకుని పదేళ్లు గడుస్తున్నా ఒక్కటంటే ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పట్ల పాలకుల చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని వారు అన్నారు. గత ప్రభుత్వ కాలంలో కారిడారు మాట అనుమాత్రం కూడా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఏపీఐఐసీ అభివృద్ధి చేసిన ప్రాంతం సైడ్ కాలువలు ధ్వంసం అయిపోయి, కంప చెట్ల గుట్టలు, పుట్టలతో నిండి ఉందని, ఎం ఎస్ ఎం ఈ పార్క్ అనే పేరుతో ఉన్న బోర్డు కూడా తుప్పు పట్టిపోతున్నదని అన్నారు. పాలకుల నిర్లక్ష్యంతోపాటు, ప్రజాధనం దుర్వినియోగం ఇక్కడ స్పష్టంగా కనబడుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల నెరవేర్చే విధంగా పరిశ్రమలు ఆకర్షించాలని, ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు. దానికంటే ముందుగా ఇక్కడ ప్రస్తుతం అధికార పార్టీ నుండి ఇన్చార్జిగా ఉన్న గొట్టిపాటి లక్ష్మీ , శాసనసభ్యులుగా ఉన్న బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఇద్దరూ సంపన్నులేనని వీరిరువురు ముందు ఇక్కడ పరిశ్రమలు పెట్టి పారిశ్రామికవేత్తలకు ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చనే మార్గం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.
దొనకొండను ఆనుకొని పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రుద్రసముద్రం గ్రామం పరిధిలో 5 ఎకరాలు సోలార్ విద్యుత్ ప్లాంటుకు కేటాఇస్తున్నట్లు ప్రభుత్వ అధికారుల ప్రకటన ద్వారా తెలుస్తుందని అన్నారు. ఆ ప్రాంతంలో పశువుల పోరంబోకు భూమిని మినహాయించి, సాగుకు యోగ్యం కాని వేలాది ఎకరాల భూమిని సోలార్ ప్లాంట్ కు తీసుకోవడం మంచిదని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కొండలు గుట్టలు చదును చేసి, తమ పూర్వీకుల కాలము నుండి చెమటను చిందించి, సాగుకు యోగ్యంగా మార్చుకొని, పంటలు పండించుకున్న భూముల్లోనే ప్లాంటు ఏర్పాటు చేయాలనటం అన్యాయమని, తమ జీవనాధారం మీకు దెబ్బ కొట్టడమేనని ప్రజలు అంటున్నారు. ఈ అంశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
ఈ బృందంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య, సిఐటియు దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుందుర్తి చిన్న నరసింహులు, కె.రామయ్య పాల్గొన్నారు.

# దిన్నె పాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షునిగా దీన్నేపాటి ఓబులేసు



**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**

లక్కిరెడ్డిపల్లి మండలం దీన్నేపాడు గ్రామం నికి తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షునిగా దీన్నేపాటి ఓబులేసును ఎన్నుకోవడం జరిగిందని ప్రకటనలో ఓబులేసు తెలియజేశాడు అతను మాట్లాడుతూ కమిటీ అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి, లక్కిరెడ్డిపల్లె మండల టిడిపి ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ కు రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంకారపు జయరాంకు గ్రామ టిడిపి నాయకులకు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నాడు కమిటీ అధ్యక్షునిగా టిడిపి కార్యకర్తలకు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశాడు దీన్ని పాడు గ్రామ టిడిపి కమిటీ అధ్యక్షునిగా దీన్నే పాటి ఓబులేసు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ దర్బార్ భాష,కార్యదర్శి దేరంగుల శివానంద కోశాధికారిగా పటాన్ రెడ్డి భాషను ఎన్నుకున్నట్లు తెలియజేశారు



# పొలం పిలుస్తుంది

**దొనకొండ సెప్టెంబర్ 23 జన సముద్రం :**

మండలం లోని చందవరం మరియు పోలేపల్లి రైతు సేవ కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ అధికారి బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ

పంట వేసిన రైతులందరు ఖచ్చితంగా ఈ పంట నమోదు మీ గ్రామ వ్యవసాయ సహాయకులని కలిసి చేయించుకోవాలని , ఈ పంట నమోదుకు సెప్టెంబర్ నెల ఆఖరు వరకు ఉంటది అని తెలిపినారు. యూరియా ఎక్కువగా వాడవద్దని యూరియా బస్తాలు బదులు నానో యూరియా వాడమని రైతులకు తెలిపినారు.

అలాగే పొగాకు వేసే రైతులు నల్ల బార్లీ పొగాకు సాగు చేయకూడదని , తెల్ల బార్లీ పొగాకు మీకు ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం వేసుకోవాలని లేదంటె పొగాకు పంటకు బదులు అపరాలను వేసుకోవాలని రైతులకు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రమణయ్య మరియు మణికుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.




# శ్రీ గాయత్రి దేవి అలంకరణ లో కుంకుళ్ళమ్మ అమ్మవారు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 23 ద్వారకా తిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ శరన్నవరాత్రి ల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం నాడు గ్రామ శివారులో కొలువైన కుంకుళ్ళమ్మ అమ్మవారు గాయత్రి దేవి గా దర్శనమిచ్చారు.

ప్రధాన అర్చకులు మాట్లాడుతూ వేదమాతగా ప్రసిద్ధి పొందిన ఈ తల్లి ముక్తా,విద్రుమ,హేమ,నీల,ధవళ, వర్ణాలతోప్రకాశిస్తూభక్తుల ను అనుగ్రహిస్తుంది. పంచ ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందనం అధిష్టానం దేవత అయిన గాయత్రి దేవుని పూజిస్తే సకల ఉపద్రవాలు తొలగు తాయినీ బుద్ధి తేజోవంతం అవుతుందని భక్తులకు ఆలయ పూజారి భైరవ స్వామి వివరించారు.అమ్మవారిని అధిక సంఖ్యలో మహిళా భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారికి కుంకుమ పూజలు అనంతరం చండీ హెూమం, మధ్యాహ్నం భజన కార్యక్రమాలు సాయంత్రం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో రేచర్ల గ్రామం సిరికొండ సుబ్బారావు కోలాట బృందం వారికోలాటంనృత్యాలుభక్తులకిఎంతోఆకట్టుకున్నాయి





**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23**

# పార్వతి దేవి అలంకారంలో శ్రీ ఉమాదేవి అమ్మవారు.

రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీ చెక్పోస్ట్ శివాలయం వద్ద వెలిసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా రెండో రోజు శ్రీ ఉమాదేవి అమ్మవారికి ప్రధాన అర్చకులు నటరాజస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పార్వతి దేవి రూపంలోఅలంకరించారు.

అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ కమిటీ పర్యవేక్షకులు అరమాటి శివగంగ రెడ్డి.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడా ఆలయంలో దసరా శరన్న రాత్రులను అత్యంతవైభవంగానిర్వహించడంజరుగుతుందన్నారు . ప్రతిరోజు కూడా పూజా కార్యక్రమాలతో పాటు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నామన్నారు.

పది రోజులు పార్టీ జరిగే అమ్మవారి పూజ కార్యక్రమంలోపాల్గొనిఅమ్మవారినిదర్శించి,కొలిచేభక్తులకుఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారన్నారు.

# నాడు నా జీవితం అందకారం

- **నేడు నా జీవితంను అదుకొన్నది ఆర్డిటి సంస్థ.**
- **నా జీవితంలో వెలుగులు విరజిమ్మేలా నోచుకోన్నాయి.**
- **ఆర్డిటి సంస్థ ఆగిపోతే తిరిగి నా జీవితం అందకారమే.**
- **నన్ను సమాజంలో పేరు తెచ్చుకొనేలా సంగీతం నేర్పించినదే ఆర్డిటినే.**
- **ఆర్డిటికి యప్సి ఆర్ఎ ను ప్రభుత్వాలు పునరుద్ధరణ చేయాలని విజ్ఞప్తి.**
- **మహిళా సంగీత కాళకారుని లక్ష్మీ**

**కుందుర్పి, సెప్టెంబర్ 23. జనసముద్రం:**

నాడు నా జీవితం అందకారమే నెలకొంది.నేడు అనంతపురం జిల్లాలో పేదలును అభ్యున్నతికి కోసం ఆర్డిటి సంస్థ స్థాపించారు.ఈ క్రమంలోనే ఆ ఆర్డిటి సంస్థ చే నా జీవితంలో వెలుగులు విరజిమ్మేలా నోచుకోన్నాయని మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామ వాసి అయిన సంగీత కాళాకారునిరాలు సోమవారం లక్ష్మీ మిడియాతో అన్నారు.

తాను కుటుంబం పేదరికంలో జన్మించానని, ఎన్నో ఇబ్బందులును పడినని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా ఆర్డిటి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నా జీవితాన్ని అదుకోయిందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తెలిపారు.

అలాంటి సంస్థ నే అగెపోయే దుస్థితి దాపురించడం బాధకారంని వివరించారు. ఆసంస్థ చే కీబోర్డ్ ప్లేయర్ గా నేను సంగీత కాళాకారునిగా మా మాస్టారు నరసింహాలు సంగీత కళాను నేర్పించారని పేర్కొన్నారు.కాగాసమాజంలోసంగీతకళాకారునిరాలంగా పేరు తెచ్చుకున్ననని గుర్తు చేశారు.మన జిల్లాలోనే వేల, లక్షల సంఖ్యలో పేదలను అందుకొన్న ఘనత ఎద్దైన వుంది అంటే ఆ ఆర్డిటి స్వచ్చంద సంస్థ కే దక్కిందినడంలో సందేహం లేదు. ప్రస్తుతం ఆర్డిటి సంస్థ కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యప్,సి,అర్,ఎ,ను పునరుద్ధరణ చేయక పోగా స్వచ్చందసంస్థ అగిపోనుందని కళాకారిని ఆందోళన వ్యక్తం చేశారు.

తద్వారా తన జీవితం తిరిగి అంధకారంలోకి పోతుందెమెనన్నఅనూనబెంగతోమదనపడుతున్నారు.



పేదలు జీవితాలు బతుకులులో వెలుగులు నింపిన ఆశాకిరణం ఆర్,డి,టి అన్నారు. ఎది ఏమైనా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి అళంత జిల్లా పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ఆర్,డి,టిసంస్థ ను యప్,సి,అర్,ఏ, ను పునరుద్ధరణ చేసేలాచర్యలుతీసుకోవాలని డిమాండ్ ఆమె చేశారు.

# ఆత్మకూరు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వైభవంగా దసరా మహోత్సవాలు







**ఆత్మకూరు,జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 23:**

ఆత్మకూరువాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరామహెూత్సవాలుఘనంగాప్రారంభమయ్యాయి. మహెూత్సవాలసందర్భంగాఅమ్మవారు బ్రహ్మచారిణి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకారంతో అలరారిన అమ్మవారిని చూసేందుకు భక్తులుఅధికసంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. దేవాలయ పరిసరాల్లో పూలతో అలంకరణలు, దీపాలతో వెలుగులు కట్టిపడేసేలా తీర్చిదిద్దారు. భక్తుల కోసమై అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. స్థానికులు, భక్తులు మహెూత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.



# రానున్న మూడు రోజులు భారీ వర్షాలు.

● అత్యవసరం అయితేనే బయటికి రండి.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతనిధి: 23 సెప్టెంబర్





తెలంగాణ రాష్ట్రములోని పలు జిల్లాలలో రానున్న మూడు రోజుల పాటు భారీస్థాయిలో వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అత్యవసరం అయితేనే తప్ప బయటికి రావద్దని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే కరీంనగర్ జిల్లా కేంద్రం తో పాటుగా హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో భారీగా వర్షాలు కురుస్తున్న విషయం విధితమే. వాతావరణ పరిస్థితులు గమనించి ప్రజలు తగు విధంగా జాగ్రత్తగా ఉండాలి. కరీంనగర్ జిల్లాలోని అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం దిశగా అడుగులు వేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేయాలి. గ్రామంలో కూలిపోయిన ఇళ్ల జాబితా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు తయారు చేసి మండల కేంద్రము లో సమర్పించి తగిన విధంగా ఆదుకోవాలస్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. రోడ్లు, కాలువలు, చెరువులకు సంబంధించిన సమాచారం మండల స్థాయి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి తక్షణమే మరమ్మత్తులు చేయించాలి.

# కల్వకుర్తి వికాస్ టెక్నో స్కూల్ డైరెక్టర్ వీరం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23



కల్వకుర్తి మండలంలో ఉన్న గ్రామాలకు మరియు కల్వకుర్తి పట్టణ అంగన్వాడి కేంద్రాలకు వచ్చిన పిల్లలకు ప్యూరిఫైడ్ వాటర్ అందించడమే లక్ష్యంగా ప్రతి అంగన్వాడి కేంద్రానికి ఫిల్టర్ వాటర్ మిషన్ ఇవ్వడం జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి వికాస్ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ రాఘవాచారిగారు, వికాస్ టెక్నో స్కూల్ బస్సు డ్రైవర్ విష్ణుగారు ,అదే విధంగా 7%ష్ట్ర% వార్డు %దీ=ూ% నాయకులు నేరటి మల్లేష్ , అంగనివాడి టీచర్. సుజనమ్మ గారు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో దుర్గ శరన్నవరాత్రుల లక్కీడ్రా.

● రూ.40 వేల ఎలక్ట్రిక్ స్కూటీ బహుమతి.

జనసముద్రం సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరుగుతున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తజన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా హనుమాన్ టెంపుల్ వద్ద లక్కీ డ్రా కూపన్లను విక్రయిస్తున్నారు. ఒక్కో కూపన్ ధరను రూ.100గా నిర్ణయించగా, విజేతకు రూ.40 వేల విలువైన "మ్యాకు వారియర్ ఎలక్ట్రిక్ స్కూటీ" బహుమతిగా అందించనున్నారు. లక్కీ డ్రా ద్వారా సమకూరిన మొత్తాన్ని నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు వినియోగించనున్నారు. దసరా సందర్భంగా ఎవరి అదృష్టం మెరవనుందో ఆసక్తి నెలకొంది.

# మందలపల్లిలో ఘనంగా మారెమ్మ జాతర..

● భక్తిశ్రద్ధలతో నియమనిష్టితో జాతర..

కుందుర్పి, సెప్టెంబర్,23,, జనసముద్రం:



మండల పరిధిలోని,అపిలేపల్లి గ్రామ పంచాయతీ మజరా మందల పల్లి గ్రామాలలో మంగళవారం మారెమ్మ జాతర అత్యంత ఘనంగా జరగడం విశేషం. మంగళవారం చివరి వారం కాగా మందలపల్లిలో మారెమ్మ దేవాలయం వెలిసింది. ఈ క్రమంలోని మారెమ్మ విగ్రహానికి అర్చకులు, పేద పండితుల మంత్రోచ్చరణ నడుమ అమ్మవారికి విశేష పూజలు చేపట్టారు. కార్యకర్తలు ఆహ్వానం మేరకు. మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, కళ్యాణదుర్గం, దేవినేని, ధర్మతేజ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త, తలారి రంగయ్య, బి, తిప్పే స్వామి,లు వేరువేరుగా విచ్చేశారు. వారి ఇరువురు ఆధ్వర్యంలో అమ్మవారికి వేరువేరుగా ప్రత్యేక పూజలు చేయించి, అమ్మవారిని దర్శించుకున్నారు మొక్కలు చెల్లించారు. ప్రజలను చల్లగా దీవించాలని అమ్మవారును వేడుకొనేలా అనుగ్రహం పొందారు. తొళత అమ్మవారు ఆదిశక్తి ప్రతిరూపంగా నిలిచిన మారెమ్మకు నిమ్మకాయలు, వేపాకు, వివిధ రకాల పూలమాలతో సుందరం సూపర్లను విశేషంగా అలరించేలా అలంకరణ చేశారు. అనంతరం గ్రామ మహిళలు ,పెద్దలు ఆధ్వర్యంలో పురాళ్ళ మోదుతో అమ్మవారికి జ్యోతుల ప్రదర్శనతో ఆలయం చేరుకొని మూడు ప్రదర్శనలు చేసి అమ్మవారికి జ్యోతులు, బోనాలను సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదలను పంచిపెట్టారు నిర్వాహకులు. అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించి తమను చల్లగా దీవించాలని అమ్మ అనుగ్రహం భక్తదులు పొందారు . అనంతరం సాయంత్రం దేవత మూర్తిని పల్లకిలో అదిష్టంప చేసి పూలమాలతో అలంకారం చేశారు. అమ్మ వెండి ముఖం కవచంతో ధరింపజేసి అమ్మవారిని పురాల మోదుతో ఆలయం నుంచి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శన ర్యాలీలో భక్తాదులు పురాళ్లు మోదుకు అనుగుణంగా నృత్య ప్రదర్శించిన చూపర్లును విశేషంగా అలరించారు. ఇంతకు మునుపు ఉదయం ఆలయానికి పచ్చటి తోరణాలతో, వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారికి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన అంతరం వారు విందు భోజనంను అరిగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు భక్తాదులు, మహిళలు ,గ్రామస్తులు, విరివిగా పాల్గొన్నారు.

# బస్సుల సమయాలు మార్చాలని ఖమ్మం డిపో మేనేజర్ కు వినతి

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మంజిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 24:-



బస్సుల సమయాలను మార్చాలని కోరుతూ బోనకల్ మండల టీఎస్ యూటీఎఫ్ నాయకులు మంగళవారం ఖమ్మం డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం-విజయవాడ ఎక్స్ ప్రెస్ బస్సులను ముష్టికుంట గ్రామంలో ఆపాలని కోరారు. సాయంత్రం 3:55 బస్సు సమయాన్ని 4:20కి మార్చాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన డిపో మేనేజర్ సమయాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# లక్కిరెడ్డిపల్లె బాలసదనం నందు పోషణ మాసోత్సవ కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 23





లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ లోని బాలసదనం నందు పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు 8వ రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు సుపోసిట్ భరత్ సాక్ష్యం భారత్ లో భాగంగా పోషణ మాసోత్సవాలు మంగళవారం జరిగిన పోషకాహార పదార్థాల అవగాహన లో స్థానికంగా లభ్యమయ్యే ఆకుకూరలు, కూరగాయలు, పళ్ళు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే బిఎస్ కిట్,బియ్యం, కందిపప్పు, నూనె పాలు,గుడ్లు,బాలామృతం లబ్ధిదారులైన గర్భవతులు బాలింతలు ఏడు నెలలనుండి మూడు సంవత్సరాల పిల్లలు తీసుకోవడం వలన అనీమియా ను నివారించడం జరుగుతుంది తద్వారా పుట్టబోయే శిశువు ఆరోగ్యవంతంగా పుడతారు బాలింతలు కూడా రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యకరంగా ఉండి పిల్లలకు పాలు సమృద్ధిగా ఉంటాయి పిల్లలు కూడా ఆరోగ్యంగా పెరుగుతారు అని ఐసిడిఎస్ నుంచి లభించే ఆహార పదార్థాలు పౌష్టికారంగా ఉంటాయని సిడిపిఓ జహారా బి తెలియజేశారు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏడు నెలల పైబడిన పిల్లలకు అదనపు ఆహారం అందించాలని సిడిపిఓ సూచించారు కార్యక్రమంలో సూపర్వైజర్స్ రూపా లక్ష్మి, దాద్వి, శారద, శివ సుబ్బమ్మ, అరుణ, సుజాత, హుస్సేన్ అమ్మ, సోనీ అంగన్వాడి వర్కర్లు బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన బస్ సర్వీస్.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 23 ద్వారకా తిరుమల ప్రతినిధి.



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చొరవతో ద్వారకాతిరుమల నుంచి అయ్యవరం మీదగా తణుకు వెళ్లే బస్సు సర్వీసు తిరిగి ప్రారంభమైంది .బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి బస్సును ఏర్పాటు చేశారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తు అడిగిన వెంటనే బస్సు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కి అయ్యవరం గ్రామస్తులు మరియు కూటమి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామ,మండల పంచాయతీల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

● ఎంపీడీవో తేజోష్ణ...

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 ( పామిడి)



పామిడి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తేజోష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి అధ్యక్షతన శిక్షణా తరగతుల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో తేజోష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పురోగతి మరియు సుస్థిరత సాధించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా తొలి రోజు ఆమె దిశనిర్దేశం చేశారు.ఈ శిక్షణా కార్యక్రమం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పంచాయతీ పురోగతి సూచిక '1.0' ఎఫ్ వై, పైశిక్షణా తరగతి నిర్వహించారు.గ్రామ పంచాయతీలు నాణ్యతతో కూడిన అభివృద్ధి,శుభ్రత పరిశుభ్రత, త్రాగునీరు,వీధి దీపాలు, డ్రైనేజీలు తదితర అంశాలపై క్షుణ్ణంగా విసదీకరిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ట్రాన్సుకోఎఇ, ఉపాధి హామీ ఏపీవో, ఏఎన్ఎంలు, సచివాలయాల సిబ్బంది, మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీల సమగ అభివృది కోసం ఈ శికణా తరగతులు ఎంతగానో ఉపయోగపడుతాయని అధికారులు సూచించారు.

# హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఈరోజు నవజీవన్ ఆర్గనైజేషన్ - సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నాయుడుపేటలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ కె. బాలాజి మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి,హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ పి.యన్. అమర్నాథ్, ఇతర హాస్పిటల్ సిబ్బంది, ఓ.ఆర్.డబ్ల్యూలు, యమ్. సాయి లక్ష్మి, టి. శ్రావణి, యమ్.ఇ.ఎ సి.హెచ్. కవిత, ఎ.యన్.యమ్ జి. శ్రీ లత, పి.ఇ లు మరియు 50 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది. తదుపరి హాస్పిటల్ సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్గించడం జరిగింది. అనంతరం కుమ్మరి వీధి ఏరియాలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో 65 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 11 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.